జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
జన్మదిన శుభాకాంక్షలు.....ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు...
కోర్టు నోటీసులు/పబ్లిక్/కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనల కోసం
ఈ 8886022523,9000621111
9948725373
నెంబర్లలో సంప్రదించగలరు

సంపుటి 16 సంచిక 41 విశాఖపట్నం మంగళవారం 03 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00




## టీడీపీ - జనసేనలు..
# వ్యూహం మార్చాయా?

### ఏపీలో మారుతోన్న రాజకీయ సమీకరణాలు..

అమరావతి: ఏపీలో పొత్తుల రాజకీయంపై క్రమంగా స్పష్టత వస్తోంది. టీడీపీ, జనసేన పొత్తు ఖాయమైనా ఇప్పటిదాకా బీజేపీ నిర్ణయంపై స్పష్టత రాలేదు. అయితే తాజాగా నాలుగోదశ వారాహి యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్ క్లియర్ పిక్చర్ ఇచ్చారు. బీజేపీ తో కలిసి వెళ్తే ఓట్లు రావచ్చు..అసెంబ్లీకి ఎంతమంది వెళ్తామనే సందేహం ఉందంటూ పొలిటికల్ రచ్చకు తెరతీశారు. ఇంతకాలం ఎన్డీయేలో భాగంగానే ఉంటామని చెప్పిన పవన్ ఇక అవసరం లేదని భావించారా? అవనిగడ్డలో జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ చేసిన ప్రసంగమే ఇప్పుడు అధికారపార్టీకి ఆయుధంగా మారింది. తన ప్రసంగంలో పదేపదే టీడీపీ- జనసేన సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని ప్రకటించారు పవన్.. కానీ బీజేపీ కూడా మిత్రపక్షంగా ఉంటుందని ఎక్కడా చెప్పలేదు జనసేన. ఇప్పుడు పవన్ వ్యాఖ్యలపైనే రాష్ట్రవ్యాప్తంగా చర్చజరుగుతోంది. రాజమండ్రి తీర్మానం ప్రకారం పొత్తులో భాగంగా బీజేపీని కూడా పొత్తులకు ఒప్పిస్తామన్నారు .. కానీ ఇప్పుడు కేవలం టీడీపీ-జనసేన ప్రభుత్వమే వస్తుందని చెప్పడం ద్వారా పొత్తులపై మరోసారి రచ్చకు కూడా పవనే కారణమయ్యారు. అసలు బీజేపీతో కలిసి వెళితే అసెంబ్లీలో అడుగుపెట్టగలమా అంటూ పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. బీజేపీని కూడా ఆలోచనలో పడేశాయి. గతంలో బీజేపీ కలిసి వస్తుందనే నమ్మకం ఉందని పవన్ చెప్పేవారు. ఇప్పుడు పొత్తు.. అధికారం గురించి మాట్లాడుతున్న సందర్భంలో ఆ ఊసే లేదు. దీని ద్వారా ఇక టీడీపీతో మాత్రమే కొనసాగాలని పవన్ డిసైడ్ అయినట్లు స్పష్టం అవుతోంది. బీజేపీ నేతలు మాత్రం తమకు జనసేనతో మాత్రమే పొత్తు ఉంటుందని ఇప్పటికీ చెబుతున్నారు. వైసీపీ విముక్త ఆంధ్రా కోసం అందరూ కలవాల్సిందే అని చెప్పిన పవన్ ఇప్పుడు మరో టర్న్ తీసుకున్నారా? లేక టీడీపీతో పొత్తు వద్దని బీజేపీనే చెప్పడం వల్లే మాట మారిందా?

## ఏ తప్పు చేయని మేమంతా ఆరెస్టైనా..
# పార్టీని కార్యకర్తలే నడిపిస్తారు



### నారా భువనేశ్వరీ

రాజమండ్రి : "తప్పు చేయని మేం అందరం జైలుకు వెళ్లినా మాకు బాధలేదు. పార్టీని నడిపించే కార్యకర్తలు మాకున్నారు. వాళ్లే పార్టీని ముందుకు తీసుకెళతారు" అని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరీ అన్నారు. చంద్రబాబు అరెస్ట్ తమ కుటుంబాన్ని తీవ్ర మనోవేదనకు గురిచేసిందన్నారు. చంద్రబాబు, తాను, లోకేశ్, బ్రాహ్మణి నలుగురం నాలుగు దిక్కులుగా అయిపోయామని ఆవేదన వెలిబుచ్చారు. చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా నేడు గాంధీ జయంతి వేళ నారా భువనేశ్వరి రాజమండ్రిలో ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ సాయంత్రం 5 గంటలకు ఆమె నిమ్మరసం తాగి దీక్ష విరమించారు.అనంతరం ఆమె ప్రసంగిస్తూ, "ఈ దీక్షలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.

# మేఘాలయలో భూకంపం..

**అస్సాం, ఈశాన్య ప్రాంతాల్లో ప్రకంపనలు.. రిక్టర్ స్కేలుపై 5.2 తీవ్రత నమోదు**



మేఘాలయ: సోమవారం సాయంత్రం మేఘాలయలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.2 తీవ్రత నమోదైనట్టు తేలింది. దీంతో.. అస్సాం, ఈశాన్య ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించాయి. అయితే.. ప్రాణనష్టం, ఆస్తినష్టాలపై ఇంకా పూర్తిగా అధికారిక సమాచారం అందలేదు. సాయంత్రం 6:15 గంటల సమయంలో మేఘాలయను భూకంపం కుదిపేసినట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. జిల్లా కేంద్రమైన రెసుబెల్‌పరా నుండి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న నార్త్ గారో హిల్స్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్టు తేలింది. దీని ధాటికి అస్సాం, ఉత్తర బెంగాల్, సిక్కింలో ప్రకంపనలు వచ్చాయి. ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించి తమకు ఇంకా నివేదిక అందాల్సి ఉందని ఓ అధికారి తెలిపారు. ఇదిలావుండగా.. ఈశాన్య ప్రాంతాల్లో తరచూ భూకంపాలు సంభవిస్తూ ఉంటాయి. ఈ ఏడాది ఆగస్టు నెలలోనూ మేఘాలయలో 5.4 తీవ్రతతో భూకంపం వచ్చింది. సాయంత్రం 8:19 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించినట్టు రిపోర్ట్స్ తెలిపాయి. మేఘాలయలోని చిరపుంజీకి ఆగ్నేయంగా 49 కిలోమీటర్ల దూరంలో బంగ్లాదేశ్ సరిహద్దులోని సిల్హెట్ సమీపంలో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించారు. 16 కిలోమీటర్ల లోతులో ఈ భూంకంపం సంభవించగా, ఎలాంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగలేదు. అటు.. అక్టోబర్ 1వ తేదీన రాత్రి 11:26 గంటల సమయంలో హర్యానాలోనూ భూంకంపం వచ్చింది. రోహ్‌తక్‌లో 2.6 తీవ్రతతో ఐదు కిలోమీటర్ల దిగువన భూకంపం సంభవించిందని.. రోహ్‌తక్‌కు తూర్పు ఆగ్నేయంగా 7 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని పేర్కొంది.

## తెలుగు రాష్ట్రాల్లో 60కిపైగా ప్రాంతాల్లో
# ఎన్ఐఏ తనిఖీలు




అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో 60కి పైగా ప్రాంతాల్లో ఎన్ఐఏ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఎన్ఐఎ అధికారులతోపాటు పోలీసుల బృందం కలిసి ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లోని పౌరహక్కుల నేతలు, కులనిర్మూలన సమితి, చైతన్య మహిళా సంఘాల నేతలు, అమరబంధు మిత్రుల సంఘం నాయకుల ఇళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాళ్ల కుటుంబ సభ్యులనూ ప్రశ్నిస్తున్నారు. మావోయిస్టులతో సంబంధాలు, వాళ్ల కార్యకలాపాలకు సహకరి చండంపై విచారణ చేపట్టారు. మావోయిస్టు సానుభూతిపరులుగా ముద్ర వడినవారితోపాటు, పౌరహక్కులు, ప్రజాసంఘాల్లో పనిచేస్తున్న పలువురి నివాసాలను జల్లెడపడుతున్నారు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు సోమవారం ఉదయం టెక్కలి మండలం తొలునూరువల్లి పంచాయతీ మున్సబ్ పేటలో కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బెలమర ప్రభాకరరావు ఇంటిలో సోదాలు నిర్వహించారు. ఈ స్వాదాలు కులనిర్మూలన పోరాట సమితి బ్యానరు, లెటర్ ప్యాడ్, సెల్ ఫోన్, దళితులు తరుపురన పిర్యాదు చేసిన దరఖాస్తులు సీజ్ చేసినట్లు సమాచారం. అయితే ఇటీవలన అంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకరరావు అరెస్టు చేయడం పాఠకులకు విదితమే. ఎమైనా నక్సల్స్ సత్సంబంధాలు ఉన్నాయని అనుమానంతో ఈ స్వాదాలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రభాకరరావు ఈనెల అక్టోబరు 25 తేదీన హైదరాబాద్ నేషనల్ ఇన్వెస్టిగేషన్ కార్యాలయానికి హాజరు కావాలని నోటిసులు ఇచ్చారని ప్రభాకరరావు తెలిపారు. హైదరాబాద్‌లో భవాని, న్యాయవాది సురేశ్ ఇళ్లలో ఎన్ఐఎ అధికార తనిఖీలు చేపట్టారు.

# లెఫ్టినెంట్ గవర్నర్ పదవిపై నాకు ఆసక్తి లేదు
## గులాం నబీ ఆజాద్



శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ తదుపరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించేందుకు తాను సిద్ధంగా లేనని మాజీ ముఖ్యమంత్రి గులామ్ నబీ ఆజాద్ పేర్కొన్నారు. గతేడాది కాంగ్రెస్ నుండి విడిపోయిన ఆయన డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ (డిపిఎపి) పార్టీని ప్రారంభించారు. ఆదివారం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. తాను ఉపాధి కోసం చూడటం లేదని, కాశ్మీర్ ప్రజలకు సేవ చేయాలనుకుంటున్నానని అన్నారు. జమ్ముకాశ్మీర్ తదుపరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా గులామ్ నబీ ఆజాద్ బాధ్యతలు స్వీకరించనున్నారని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ వార్తలను కొట్టిపారేస్తూ.. పుకార్లను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. లెఫ్టినెంట్ గవర్నర్ పదవిపై తనకు ఆసక్తి లేదని అన్నారు. తాను పునరావాసం కోసం చూస్తున్నానన్న అభిప్రాయాన్ని కొందరు కల్పించేందుకు యత్నిస్తున్నారని అన్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం జమ్ముకాశ్మీర్ ప్రజలు ఎదుర్కొంటున్న రెండు ప్రధాన సమస్యలని అన్నారు. ఈ రాష్ట్రంలోని పర్యాటక అవకాశాలను వినియోగించుకోవడం ద్వారా వాటిని పరిష్కరించాలనుకుంటున్నానని అన్నారు. నిరుద్యోగం పెరుగుతోందని, ప్రభుత్వం ఆర్భాటపు ప్రకటనలే తప్ప ఉద్యోగాలు కల్పించడం లేదని అన్నారు. చదువుకున్న యువత అవకాశాల కోసం చూస్తున్నారని, తల్లిదండ్రులు తమ పొదుపు మొత్తాలను యువత చదువు కోసం ఖర్చు చేశారని అన్నారు. టులిప్ గార్డెన్ (2007లో ఏర్పాటు చేసినది) వేలాది మందికి జీవనోపాధిని అందించిందని, జమ్ముకాశ్మీర్‌లోని ప్రతి జిల్లాలో పది నుండి 12 పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిగా తను ప్రణాళిక రూపొందించానని చెప్పుకొచ్చారు.



### జనాభా ప్రాతిపదికన ప్రజలకు హక్కులు దక్కాలి: రాహుల్ గాంధీ

పట్నా : బిహార్ ప్రభుత్వం కుల గణన వివరాలు విడుదల చేసిన క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు వారి జనాభా ఆధారంగా హక్కులను అందచేయాలని రాహుల్ పేర్కొన్నారు. బిహార్ ప్రభుత్వం చేపట్టిన కుల గుణన దేశంలో కుల గణాంకాలు తెలియాల్సిన ప్రాధాన్యతను తెలియచెప్పిందని వ్యాఖ్యానించారు. బిహార్‌లో కుల గణన ఆధారంగా రాష్ట్రంలో ఓబీసీ, ఈబీసీ జనాభా 63 శాతం కాగా, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా 84 శాతంగా వెల్లడైంది. కేంద్ర ప్రభుత్వంలో పనిచేసే మొత్తం 90 మందిలో కేవలం ముగ్గురే ఓబీసీలు..వీరు దేశ బడ్జెట్‌లో కేవలం 5 శాతాన్నే నిర్వహిస్తున్నారు..అందుకే దేశంలో కుల గణాంకాలు తెలుసుకోవాలని రాహుల్ ట్వీట్ చేశారు.



## రాజారెడ్డి రాజ్యాంగం పోవాలి.... అంబేద్కర్ రాజ్యాంగం రావాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి.)రాజారెడ్డి రాజ్యాంగం పోవాలి అని అంబేద్కర్ రాజ్యాంగం రావాలని పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు సోమవారం నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మధ్యన చంద్రబాబు ఉన్నాడని రానున్న ఎన్నికలలో గెలుస్తారు అనే ఉద్దేశంతో తప్పుడు కేసులతో చంద్రబాబును అరెస్టు చేశారని అన్నారు. జగన్ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసిన ప్రజల హృదయాలలో చంద్రబాబు స్థిర స్థాయిగా ఉంటారని అన్నారు.. ఏం సామార్గంలో దీక్షలు చేస్తుంటే పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి లేదని అన్నారు గ్రామ స్వరాజ్యం లేదని గ్రామాలలో కులాలకు మతాలకు తగాదులు పెట్టి గ్రామాలను నాశనం చేస్తున్నారని అన్నారు రానున్న ఎన్నికలలో వైయస్సార్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దింపుతారని అన్నారు చంద్రబాబు అక్రమ అరెస్టు ను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఒక పెద్ద హంబాక్



చిత్తూరు, అక్టోబర్ 02 (ప్రజాపాలన న్యూస్): చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పి సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఒక పెద్ద హంబక్ తప్పించి మరోటి కాదని, ఒకపక్క ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో కనీసం మందులు, మాత్రలు, సూదులు, లేకుండా ప్రజలు ఇబ్బంది పడతా ఉంటే... జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రజల డబ్బుతో, ప్రభుత్వ ధనంతో వైసీపీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో కనీసం మందులు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే 126 రకాల మందులు ఇస్తామని ప్రజలను బూరడి కొట్టి, ప్రజలను ఏమార్చిడమే అవుతుందని, గతంలో రేషన్ షాపుల్లో కేవలం బియ్యం తప్పించి కందిపప్పు కూడా ఇవ్వలేక చేతులెత్తేసిన జగన్ సర్కార్, మరోపక్క ప్రజలు పౌష్టికాహారం తినాలని సూచనలు ఇవ్వడం ప్రజల్ని హేళన చేయడమే అవుతుందని, గతంలో చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వంలో చంద్రన్న సంచార చికిత్స అని, 104 వాహనాల ద్వారా బీపీలు ,షుగర్లు, థైరాయిడ్ మరియు ఇతర పరీక్షలు నిర్వహించి ఇంటి వద్ద మందులు ఇచ్చినటువంటి పథకానికి పేరు మార్చి, ప్రచారం పొందుతున్నారని, దీనివలన ప్రజలకు ఉపయోగపడినటువంటి దాఖలాలు ఏమీ లేవని, పైగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి మండల కేంద్రానికి ఒక అంబులెన్స్ ని ఇస్తామని ప్రజల్ని ఓదరగొడుతున్నారని, ఉన్న అంబులెన్స్ లే మరమ్మతులకు గురై మూలన పడి ఉంటే దానిని బాగు చేసే నాథుడు లేదుగాని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ఏర్పాటు చేస్తామని చెప్పడం ప్రజల్ని మోసగించడమే అవుతుందని, ప్రజల సొమ్ముతో పార్టీ రంగులు వేసుకోకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికి కూడా జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లపైన పార్టీ రంగులు వేయటం సుప్రీంకోర్టు నిబంధనలను ఉల్లంఘించడం అవుతుందని, పీహెచ్సీలలో మరియు వైద్యశాలలో ఉన్న వైద్యులను, సిబ్బందిని ,జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో పార్టీ ప్రచార కార్యక్రమానికి తిప్పుతుంటే, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు వెళ్లేటువంటి రోగులకి కనీసం మందులు మాత్రలు ఇచ్చే దిక్కు లేదని, ఎమర్జెన్సీ కేసులను చూసే నాథుడే లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేటు వైద్యశాలకు వెళ్లేటువంటి పరిస్థితి ఉందని, ప్రజల సొమ్ముతో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న వైసీపీ ప్రచార కార్యక్రమం తప్పించి మరొకటి కాదని, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బందిని, వైద్యులను, జిల్లా కలెక్టర్లను,తిప్పడం మరీ విడ్డూరమన్నారు. ఈ యొక్క విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్స్ అధ్యక్షుడు మే షాక్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, లోకేష్ చౌదరిలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం కోసం పోరాడినట్టు రాష్ట్ర ప్రభుత్వాంతో పోరాడాల్సి వస్తుంది:టిడిపి నేత మోహన్ మురళి

ప్రజా పాలన న్యూస్.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ గంగాధరనెల్లూరు నియోజకవర్గ కేంద్రంలోని నిర్వహించిన సత్యమేవ జయతే దీక్ష లో నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వారు ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వెదురుకుప్పం క్లస్టర్ ఇన్చార్జి టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి పి.మోహన్ మురళి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినట్టు, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడాల్సి వస్తుందని అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంతో చెత్త ను ఎలా తొలగించామో రాజకీయాల్లో ఉన్న చెత్తను కూడా బయటకు తీసే బాధ్యత ప్రజలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజలకు, రాష్ట్రానికి నమ్మకంగా ఉండాల్సిన నాయకులు, ప్రభుత్వాలు ప్రజలను చట్టాలను భక్షించే పరిస్థితి కి వచ్చేశాయి అని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్, టీడీపీ నేతల పై వేధింపులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్త పరిచారు కార్యక్రమంలో లోకనాథ్ రెడ్డి మునిచంద్రారెడ్డి బియ్యం రవి చంగల్రాయిరెడ్డి, నాగరాజరెడ్డి,వర్మ,నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాస్టర్ కీ, స్నేహ టీవీ ఛానళ్ల పాత్రికేయుల ఆత్మీయ సమావేశం...












హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):తెలుగు రాష్ట్రాల స్నేహ, మాస్టర్ కీ ఛానల్ పాత్రికేయుల ఆత్మీయ సమావేశం హైదరాబాద్ చింతల్ బస్తీ లోని ఆర్య వైశ్య సదన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్ మాస్టర్ కీ ఛానల్ నూతన సి. ఈ .ఓ నీలం రాంబాబు నాయుడు తో కలిసి రెండు తెలుగు రాష్ట్రాల పాత్రికేయులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ ఛానల్ లో పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి వార్తలను కవర్ చేయాలి, సమాజ హితానికి, ఛానల్ అభివృద్ధి కోసం రిపోర్టర్ లు చేయాల్సిన గురుతర బాధ్యతలను అందరికి గుర్తు చేశారు. ఒక మంచి రిపోర్టర్ గా ఎదగాలంటే ఎలాంటి వార్తలను కవర్ చేయాలో తెలిపారు. ఒక రిపోర్టర్ అవినీతి రహితంగా ఉంటే సమాజంలో ఎంత గొప్ప పేరు ప్రఖ్యాతులు వస్తాయో అందరు గుర్తెరిగి పనిచేయాలన్నారు. పారదర్శకంగా పనిచేసిన ప్రతీ రిపోర్టర్ అత్యున్నత స్థాయికి చేరుకుంటాడని, ఛానల్ తరపున పూర్తి స్వేచ్ఛ ఇచ్చినప్పుడు నిజాయితీగా పనిచేయడం ప్రతీ పాత్రికేయుడి బాధ్యత అన్నారు. నియోజకవర్గానికి ఒకరిని ఛానల్ యజమానిని చేయాలన్న సత్సంకల్పంతో వికేంద్రీకరణ పద్ధతిలో ఛానల్ ను ఏర్పాటు చేశామన్నారు. బహుజనులను ఛానల్ యజమానులను చేయడమే మాస్టర్ కీ ముఖ్య ఉద్దేశ్యం అని, తెలుగు రాష్ట్రాలలో ఛానల్ అభివృద్ధి చెందిన తరువాత మిగతా రాష్ట్రాలలో కూడా ఛానల్ అభివృద్ధి కి కృషి జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్క రిపోర్టర్ సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను ప్రజల ముందుంచే బాధ్యతను ఇకనుండి నూతన సి ఈ ఒ రాంబాబు ఆధ్వర్యంలో అందరు రిపోర్టర్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. అవినీతికి దూరంగా ఉంటూనే ఛానల్ రెవెన్యూను పెంపొందించి ఛానల్ అభివృద్ధికి తద్వారా తమ సొంత వృద్ధికి కూడా రిపోర్టర్లు పాటుపడాలని ఆయన తెలిపారు.ఛానల్ నూతన సి ఈ ఒ నీలం రాంబాబు నాయుడు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లు అవినీతి రహితంగా, పారదర్శకంగా పనిచేస్తే సత్ఫలితాలు పొందవచ్చని, ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్ట్ లుగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మాస్టర్ కీ ఛానల్ రిపోర్టర్ గా ,సమాజంలో నివసిస్తున్న ప్రతీ ఒక్కరికి కొన్ని హక్కులను, బాధ్యతలను రాజ్యాంగం కల్పించిందని వాటిని ప్రజలకు అందకుండా కప్పిపెట్టారని ఆ సామాన్యుడి హక్కులను, వనరులను, అవకాశాలను ప్రజల ముందుంచే గురుతర బాధ్యత రానున్న రోజుల్లో మాస్టర్ కీ ద్వారా సాకారం కావాలని, వారి హక్కులను వారు పొందే వరకు మాస్టర్ కీ ఛానల్ రిపోర్టర్ గా సమాజ హితానికి ప్రతీ ఒక్కరు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ కీ ఛానల్ ఎపి ఇంచార్జ్ గురజాల శ్రీనివాస్ రావు రిపోర్టర్లకు పలు విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కటికల శివ భాగ్యారావు నూతన సీఈవో నీలం రాంబాబు నాయుడు, గురజాల శ్రీనివాస్ రావు తో పాటు తెలంగాణ ఇంచార్జ్ హరినాథ్ గుప్తా, ఛానల్ ఇన్ పుట్ ఎడిటర్ దుర్గాప్రసాద్, రిపోర్టర్ల కొ ఆర్డినేటర్ వెంకటేష్ రెండు తెలుగు రాష్ట్రాల మాస్టర్ కీ, స్నేహ ఛానల్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల మండలం, దామలచెరువు పంచాయతీలో సత్యమేవ జయతే దీక్ష...



తిరుపతి జిల్లా, అక్టోబర్ 02 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలం, దామలచెరువు హైవే రోడ్డుపై ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహానికి పూలమాల చేసి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా "సత్యమేవ జయతే దీక్ష" చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఒక్కరోజు నిరాహారదీక్షను చేపట్టారు. పులివర్తి నానికి మద్దతుగా చిత్తూరు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి నాజీర్, మండల అధ్యక్షుడు తలారి గురునాథ్,పాకాల మండల జనసేన నాయకుల మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా టీడీపీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైలులో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరసన తెలియజేసారు. అదేవిధంగా భువనేశ్వరి రాజమండ్రిలో, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఢిల్లీలో నిరసన తెలియజేస్తున్నారని, వారికి మద్దతుగా చంద్రగిరి నియోజకవర్గంలో నిరసనలు తెలియజేస్తున్నట్లు పులివర్తి నాని తెలిపారు. ఎఫ్ఐఆర్ లో చంద్రబాబు పేరు లేకపోయినా అధికార యంత్రాంగాన్ని నయానా, భయానా చేతిలో పెట్టుకుని అక్రమ కేసులలో జైల్లో పెట్టి 24 రోజులు గడుస్తున్నా వివిధ కేసులు బనాయించి జైలు నుండి బయటకు రాకుండా మా నాయకుడిని ఇబ్బంది పెట్టడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబుకు మద్దతుగా భారీ ఎత్తున నిరసనను తెలియజేస్తున్నప్పటికి చలనం లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. 2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యాన్ని అంచలంచెలుగా నిషేధిస్తామని చెప్పి భారీ ఎత్తున మద్యం వ్యాపారం చేస్తూ యువతను మద్యానికి, మత్తుకు బానిసలు చేస్తూ ఉద్యోగాలు కల్పించకుండా, పరిశ్రమలు రాకుండా చేస్తున్నారు. ఇదేనా అభివృద్ధి అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2014 నుంచి 2019 వరకు జరిగిన అభివృద్ధి ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని చూస్తే రాష్ట్ర ప్రజలకు ఈ ప్రభుత్వం పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతుందని అన్నారు.అక్రమ సంపాదనే లక్ష్యంగా చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్నికల ముందు ఒక విధంగా... ఎన్నికల తర్వాత మరొక విధంగా... అంటే అపరిచితుడు లాగా ప్రవర్తించడం నాకు తెలియదు. నేను ఎన్నికల ముందు నాయకుడిగా నడిపిస్తూ... గెలిచిన తర్వాత కార్యకర్తగా నియోజకవర్గ ప్రజలకు పనిచేస్తాను. ప్రస్తుత ఎమ్మెల్యే రెండుసార్లు గెలిచి అధికార గర్వంతో కార్యకర్తలను నియోజకవర్గ ప్రజలను చిన్న చూపుతో పక్కనపెట్టాడు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో "ఆత్మీయ సమ్మేళనం" పేరుతో కార్యకర్తలను దువ్వే ప్రయత్నం చేస్తున్నాడు. చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తలు ఇటువంటి అపరిచితుడుని నమ్మబోరని నాని తెలిపారు. అంతేకాకుండా కార్యకర్తలకు ఎన్ని బహుమతులు ఇచ్చినా,విందులు ఏర్పాటు చేసినా, మద్యం ఏరులై పారినా... ఎన్ని పై ఎత్తులు వేసినా,ఎంత ఖర్చు చేసినా రాబోవు 2024 ఎన్నికలలో టిడిపికి జనసేన మద్దతు ఇస్తామని... పులివర్తి నాని విజయాన్ని ఎవరు ఆపలేరు అని అన్నారు. రాష్ట్రంలోకంతా అవినీతిలో మొదటి స్థానం చంద్రగిరి నియోజకవర్గం ఆరు మండలాలలో చంద్రగిరి ఎమ్మెల్యే బెంచీలను టెండర్ విధానంలో 2,800 రూపాయలు విలువ చేసే వాటిని 8200 రూపాయలకు టెండర్ పాడి అవినీతికి పాల్పడ్డారో, నియోజకవర్గంలో వేసిన సిమెంట్ రోడ్లు కాంట్రాక్టర్ మీ కుటుంబ సభ్యులలో ఒకరని ఇచ్చారు అన్న విషయం అందరికి తెలిసిందే... ఇదేనా అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడు కి జనసేన పార్టీ ఆర్థికసహాయం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 2: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆనందపురం మండలం పొడుగు పాలెం గ్రామానికి చెందిన చందక రవి అనే జనసైనికుడు కి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇన్సూరెన్స్ లో భాగంగా జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల చేతుల మీదగా ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాఖరి శ్రీనుబాబు , చందర్రావు,మజ్జి శ్రీను, తమ్మిన అప్పలరాజు, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, గోవింద్, కోరుకొండ మూర్తి, కుప్ప రామలక్ష్మి రాజశేఖర్, ప్రశాంత్ కుమార్ నాయుడు, రాంపల్లి సురేష్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవు-ఎస్ఈబి సిఐ పి.అశోక్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరక్టర్ డాక్టర్ ప్రేమ్ కాజల్ ఆదేశాల ప్రకారం ప్రతిపాడు,కిర్లంపూడి మండలాల్లో గాంధీ జయంతి సందర్భంగా డ్రై డేను అబ్జర్వేషన్ చేస్తూ దాడులు చేశారు.ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో అమ్మడానికి సిద్ధంగా ఉంచిన 102 క్వార్టర్ మద్యం సీసాలు,18 పెద్ద బీరు సీసాలు ముద్ద నూకరాజు అనే వ్యక్తి నుండి అదేవిధంగా కిర్లంపూడి గ్రామంలో 7 క్వార్టర్ మద్యం సీసాలు బొంద సత్తిబాబు అనే వ్యక్తి నుండి స్వాధీన పరుచుకుని స్థానిక ప్రత్తిపాడు ఎస్ఈబి స్టేషన్లో ఇరువురిపై కేసులు నమోదు చేశామని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. అశోక్ తెలిపారు.ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో జిల్లా స్థాయి స్పందన కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి స్పందన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినదని తెలిపారు.ఈ దాడుల్లో ఎస్సై బి.శ్రీనివాసరావు,హెడ్ కానిస్టేబుల్ వెంకన్న దొర, కృష్ణార్జున,కానిస్టేబుల్స్ ఆర్. దొరబాబు,ఎం. వెంకటేశ్వరరావు,రామకృష్ణ, భద్రరావు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నారావారిపల్లిలో సామూహిక రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డి



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, అక్టోబర్ 02 (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి మండలం, నారావారిపల్లిలో చంద్రబాబు ఇంటి ముందర బైఠాయించి చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసనగా సామూహిక రిలే నిరాహార దీక్ష నారా వారి కుటుంబీకులు చేపట్టారు. ఈ నిరాహార దీక్షకు నారావారిపల్లె చుట్టుపక్కల గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. నారావారిపల్లిలో జరుగు సామూహిక రిలే నిరాహార దీక్షలో పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున న్యాయం కోసం జైలులో పోరాడుతున్న చంద్రబాబుకి మద్దతుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాంగానికి విలువలేదని, మహనీయుల త్యాగానికి నిలువ నీడ లేదన్నారు. గాంధీ జయంతి రోజున మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైలులో ఒక్క రోజు దీక్షను చేపట్టారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో సామూహిక రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయని. చంద్రబాబు ఒక్కరోజు దీక్షకు మద్దతుగా నియోజకవర్గంలో పలుచోట్ల దీక్షలు చేపట్టామన్నారు. ఆనాడు దేశ సంపదను కొల్లగొడుతున్న తెల్లదొరలను తరిమికొట్టారని.... ఈనాడు రాష్ట్ర సంపద కొల్లగొడుతూ రాష్ట్రం రావణ కష్టంగా మార్చిన జగన్ రెడ్డిని 2024 ఎన్నికలలో ఓడించి రాష్ట్రం నుంచి తరిమి...తరిమి... కొట్టాలన్నారు.

## టెన్పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రన్నరప్‌గా సుమతీ నల్లబంటు




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : బెంగళూరులో సెప్టెంబరు 25 నుంచి 30 వరకు జరిగిన 32వ నేషనల్ టెన్‌పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్ (టి.బి.ఎస్.ఐ)కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఒక మహిళ సహా 8మంది క్రీడాకారులు పాల్గొన్న విషయం విధితమే. కాగా వారిలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన సుమతీ నల్లబంటు టెన్పిన్ బౌలింగ్‌లో నాకౌట్ గేమ్‌లో 25 పిన్స్ తేడాతో రన్నరప్‌గా రెండొవ స్థానంలో నిలిచారు. పురుషుల విభాగంలో కర్ణాటకకు చెందిన కిషన్.ఆర్. విజేతగా నిలవగా, ఆకాష్ అశోక్‌కుమార్ రన్నరప్‌గా నిలిచారు. అలాగే తమిళనాడుకు చెందిన సబీనా అత్తిక విన్నర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలను కర్ణాటక క్రీడల శాఖ మంత్రి బి.నాగేంద్ర, కర్ణాటక ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.గోవిందరాజ్‌లు మెమొంటోలు అందజేసి అభినందించారు.

## గాంధీజీ కలలు కన్న స్వరాజ్య స్థాపనకు ఎన్ఎస్ఎస్ కృషి అభినందనీయం

చీరాల, అక్టోబర్ 02, ప్రజా పాలన : మహాత్మా గాంధీజీ కల లు కన్న స్వరాజ్య స్థాపనకు, ఎన్ టి ఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఎన్ ఎస్ ఎస్ వారు, చేస్తున్న కృషి అభి నందనీయమని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు.చీరాల మండలం, కావూరి




వారి పాలెం పంచా యితీలో, ఎన్ టి ఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఎన్ ఎస్ ఎస్ క్యాంపులో భాగంగా, ప్రజలకు ప్లాస్టిక్ నిషే ధం, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి తెలియ జేస్తూ, అవగాహనా ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం ప్రాణాంతక మని, కల్తీ పదార్థాల వాడకం అనారోగ్య సమస్యలకు మూల కారణమన్నారు. గ్రామాలను అభివృద్ధి పరుస్తూ, గ్రామస్తుల కు ఉపయోగకరమైన పలు అంశాలపై,ఎన్ఎస్ఎస్ విభాగం వారు చేస్తున్న కృషి స్ఫూర్తిదా యకమన్నారు. ఆహార పదార్థా ల కల్తీ గురించి, ఎన్ ఎస్ ఎస్ ప్రతినిధులు, వాలంటీర్లు, ప్రజ లకు అవగాహన కల్పించి, అక్కడే వంటకాలు కూడా తయారు చేసి, కల్తీ ఉన్న వంట కాలకు, కల్తీ లేని వంటకాలకు మధ్య ఉన్న తేడాను చూపి, ప్రజలకు అర్థమయ్యేలా వివరిం చారు. తొలుత గాంధీ జయంతి ని పురస్కరించుకొని, మహాత్మా గాంధీ చిత్రపటానికి, పూలమా లలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. గాంధీజీ దేశానికి అందించిన సేవలను వక్తలు వివరించారు.కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్స్ డాక్టర్ విమల, డాక్టర్ బ్లెస్సీ సాగర్, పి.డి.ఫణీధర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమసేన బాపట్ల జిల్లా కన్వీనర్ గా చీరాల అడ్వకేట్ కనపర్తి రామారావు



చీరాల, అక్టోబర్ 02, ప్రజాపాలన : కాపు సంక్షేమ సేన బాపట్ల జిల్లా కన్వీనర్ గా, చీరాలకి చెందిన అడ్వకేట్ కనపర్తి రామారావు నియమితులైయ్యా రు.కాపు సంక్షేమ సేన ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మా నం ప్రకారం, కాపు సంక్షేమ సేన బాపట్ల జిల్లా కన్వీనర్ గా చీరా ల కి చెందిన అడ్వకేట్ కనపర్తి రామారావు నియమింపబడ్డా రు.ఈ మేరకు కాపు సంక్షేమ సేన మూడు జిల్లాల ప్రాంతీయ కో – ఆర్డినేటర్ రాయని రమేష్ బాబు , ప్రస్తుత బాపట్ల జిల్లా అధ్యక్షులు తరణి గోపాలకృష్ణ ల నుండి, సోమవారం ఉత్త ర్వులు అందుకున్నట్లు, జిల్లా నూతన కన్వీనర్ గా నియమి తులైన రామారావు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, కాపు సంక్షేమ సేన అభ్యున్నతికి, సంస్థను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.రామారావు ఎంపిక పట్ల వారి మిత్రులు, ఆయా రంగాల, చీరాల ప్రాంత ప్రము ఖులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో పనిచేస్తున్నాం: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మహా త్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో గాంధీ సెంటర్ కూడలిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్ర హానికి ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు ఈ సందర్భంగా ఆ య న మాట్లాడుతూ జాతిపిత స్ఫూర్తితోనే పనిచేస్తున్నా మని ఆయన తెలిపారుమహా త్ముడు కలలుగన్న గ్రా మ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిదన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు వాలంటీర్ల ద్వారాఇంటి ముందుకు ప్రభుత్వ పరిపాలన సాగిస్తున్నామన్నారు.పట్టణంలో చేపట్టిన ప్రధాన రోడ్ల నిర్మాణ పనులు పూ ర్తయితే.గాంధీ సెంటర్ ను జంక్షన్ గా తీర్చిదిద్దుతాం మా హయాంలో అభివృద్ధి చేయాలన్నదే ప్రధాన ఆ కాంక్షఅన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధు లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు

## గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మ హాత్మా గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి జ యంతులను పురస్కరించుకొని పట్టణంలోని ,ము న్సిపల్ కార్యాలయం నందు మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతుల సందర్భంగా వారి విగ్ర హాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయ భాను గారు పూలమాల వేసి ఘన నివాళులర్పించా రుఈ సందర్భంగా ఉ దయభాను మాట్లాడుతూ భార తనేతగా గాంధీ భారతదేశ రెండవ ప్రధానమంత్రిగా లాల్ బహుదూర్ శాస్త్రి చరిత్రకు చెప్పలేనంత గౌరవా న్ని తెచ్చిపెట్టిన ఆధునిక నాయకులని అన్నారు. మ హాత్మా గాంధీ గారు బోధించిన సత్యం,అహింస ఎంతో ఉన్నతమైనయని అన్నారు.గాంధీ ఆశయాల సాధన కోసం ఆయన సిద్ధాంతాలను పాటిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమం త్రి జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చారన్నారు. స్వతంత్ర దేశంలో రెండో ప్రధానిగా దేశ ప్రజలకు సేవలు అందిం చి, జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో ముందుకెళ్లిన మహనీయులు, ఆదర్శమైన జీవితం గడిపిన లాల్ బహుదూర్ శాస్త్రి సేవలు మరువలేనివని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ త న్నీరు నాగేశ్వరరావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ మానే ప ల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభా కర్, రాష్ట్ర పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి,ప ట్ట ణ కౌన్సిలర్లు వట్టేం మనోహర్,నూకల సాంబ,పందుల రోశయ్య,తళ్లూరు వెంకటేశ్వర్లు తదితర ముఖ్య నా యకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# గాంధీజయంతి వేడుకలు



మచిలీపట్నం అక్టోబర్ 02 ప్రజాపాలన :మచిలీపట్నం, స్పెషల్ సబ్ జైల్ లో అక్టోబర్ 2న గాంధీ 154 వ జయంతినిపురస్కరించుకుని ఖైదీల సంక్షేమ దినోత్సవమును జిల్లా లీగల్ ఎయిడ్ అథారిటిసెక్రటరీ, కే వి రామ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు . ఖైదీలసంక్షేమ దినోత్సవమును పురస్కరించుకుని జైల్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికిపూల మాలలను వేసి నివాళులు అర్పించారు. జైలు ఆవారణలో 'స్వచ్ఛ భారత్‌దివస్' ను పురస్కరించు కొని పండ్ల మొక్కలను నాటారు. అనంతరం జైల్ లోఖైదీలను ఉద్దేశించి జిల్లా లీగల్ ఎయిడ్ అథారిటి న్యాయమూర్తి కే వి రామకృష్ణయ్య జాతి పిత గాంధీ గారు ప్రభోధించిన 'సత్య మేవ జయతే ' అనే నినాదముతో ప్రతి ఒక్కరు నడవాలని మరియు హింసా మార్గాన్ని వీడి ఆహింసమార్గములో మంచి పరివర్తనతో మెలగాలని ఖైదీలకు సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి .హరి బాబు లీగల్ ఎయిడ్‌డిఫెన్సు కౌన్సిల్ అడ్వకేట్ చీలి ముసలయ్య,,జైల్ విసిటింగ్ డాక్టర్ వై. బాలసుబ్రహ్మణ్యం మరియు జైల్ సూపరింటెండెంట్ పిల్లా రమేష్. జైల్ సిబ్బందిమరియు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం జైల్ లో ఖైదీలకు చెస్,కారమ్స్, వ్యాస రచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానము చేశారు.

## లాభసాటి వ్యవసాయానికి సెంచూరియన్ విద్యార్థుల సూచనలు




నూజివీడు, అక్టోబర్ 02, ప్రజాపాలన ప్రతినిధి: ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పర్లాకిమిడి సెంచూరియన్ యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చరల్ విద్యార్థులు లాభసాటి వ్యవసాయానికి అనేక సూచనలు చేస్తూ పలువురు శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులైన రైతులు, అధికారుల అభినందనలు పొందుతున్నారు. ఇందుకోసం ఏలూరు జిల్లా పరిధిలో ముసునూరు, లింగపాలెం, ధర్మాజీగూడెం మండలాలను విద్యార్థులు ఎంపిక చేసుకోవడం జరిగింది. డాక్టర్ అశోక్ కుమార్, జి శేఖర్, ఉపాసన సాహో ఆధ్వర్యంలో బీఎస్సీ అగ్రికల్చరల్ విద్యార్థులు వి లేఖ, కృష్ణ శ్రీ,, పి నవ్య, సాయి లక్ష్మి, జి లిఖిత ల బృందం రైతులకు సోమవారం పలు రకాల సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వరి లేక ఇతర పంటలు వేసే సమయంలో తెగుళ్ళు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. అలవాటు ప్రకారం వినియోగించే రసాయనాలను పంటలకు హాని కలగకుండా ఏ మోతాదులో వినియోగించాలో సోదాహరణంగా వివరించడం జరిగింది. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా ఉన్న సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని అవలంబిస్తూ పంటలు పండించుకోవడం ద్వారా కీటకాల భార్య నుండి ఏ విధంగా పంటలను కాపాడుకోవాలో తెలిపారు. భూమిలోని మట్టి క్షీణత, సామర్థ్యాలపై రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలలోని రైతులు పాల్గొన్నారు.

## నేతాజీ సేవా సమితి ఆధ్వర్యం లో జాతిపితకి ఘన నివాళులు



చీరాల, అక్టోబర్ 02, ప్రజా పాలన : భరత జాతి ముద్దు బిడ్డలుగా గాంధీ ,లాల్ బహ దూర్ లని గుర్తింపు పొందారని, చీరాల నేతాజీ సేవా సమితి అధ్యక్షులు చుండూరి కృష్ణ మూర్తి అన్నారు. సోమవారం గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా, వారి రువురి చిత్రపటాలకి, పూలమా లలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ మహాత్ముని గా విశ్వ ప్రసిద్ధుడయ్యారని, అలాగే లాల్ బహుదూర్ శాస్త్రి కూడా మహాత్ముడే నన్నారు. ఇద్దరు గొప్పవాళ్ళు పుట్టినతేదీ ఒకటే కావడం ఆశ్చర్యకరం, పరమానందభరితమని పేర్కొ న్నారు. ఇద్దరూ అక్టోబర్ 2వ తేదీ జన్మించి భారతనేతగా గాంధీ, భారతదేశ రెండవ ప్రధానమంత్రిగా లాల్ బహు దూర్ శాస్త్రి, చరిత్రకు చెప్పలే నంత గౌరవాన్ని తెచ్చిపెట్టిన ఆధునిక నాయకులన్నారు. కార్యక్రమంలో రామారావు, మణిబాబు, మునీరుల్లా ఖాన్, జివివీ ప్రసాద్, శ్రీధర్ తదితరు లు పాల్గొన్నారు

## రాజమండ్రి సత్యాగ్రహ దీక్షకు బయలుదేరిన జగ్గంపేట నియోజకవర్గ తెలుగు మహిళలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి రాజమహేంద్రవరంలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిర్వహించ తలపెట్టిన సత్యాగ్రహ దీక్షకు జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాల నుంచి వందలాది మంది మహిళలు బయలుదేరి వెళ్లారు. ముందుగా జగ్గంపేట, కిర్లంపూడి మండలాలకు సంబంధించిన మహిళలందరూ జగ్గంపేట పార్టీ కార్యాలయం చేరుకుని అక్కడి నుండి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తో పాటు కలిసి గండేపల్లి చేరుకున్నారు. అక్కడ గండేపల్లి మండలం మహిళలతో కలిసి బయలుదేరి రాజమండ్రి కోరి మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన సభాస్థలికి చేరుకున్నారు. అక్కడకు గోకవరం మండలం నుంచి వచ్చిన వారందరూ కోరుకొండ మీదుగా రావడం జరిగింది. సత్యాగ్రహ దీక్షా శిబిరంలో భువనేశ్వర్ కి సంఘీభావం తెలియజేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతు నవీన్ సతీమణి లక్ష్మీదేవి ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గాంధీజీ కలగన్న స్వరాజ్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కనబడటం లేదని హింస, కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్షాలపై కుట్రలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ ఈరోజు చంద్రబాబు సెంట్రల్ జైలు లోను, లోకేష్ ఢిల్లీలోనూ నారా భువనేశ్వరి రాజమండ్రి కోరి మార్కెట్ వద్ద సత్యాగ్రహ దీక్షలు చేస్తున్నారని వారికి మద్దతుగా జగ్గంపేట నుండి అధిక సంఖ్యలో మహిళలు బయలుదేరి భువనేశ్వర్ గారి దీక్షలో కూర్చుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కబ్జాకు గురి అవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : జగ్గంపేట అక్టోబర్ 2 కబ్జాకు గురైన పోలవరం స్థలమును కాపాడాలని దళిత సంఘాలు డిమాండ్ చేసినావి గోకవరం రోడ్డులో పోలవరం కాలువ ఆనుకుని ఉ న్న ప్రభుత్వ స్థలమును సుమారుగా 25 కోట్ల విలువ చేసే స్థలమును స్థానిక శాసనసభ్యులు అండదండతో ఒక సామాజిక వర్గం ఎటువంటి అనుమతులు లేకుండా స్థలమును వాళ్లు స్వాధీనంలో తీసుకున్నారు స్థలమును కాపాడవలసిన అధికారులు కంచే చేను మేస్తున్న చందనంగా వ్యవహరించి రాజకీయ ఒత్తులకు లొంగిపోతున్నారు అన్ని ప్రభుత్వ కార్యాలయములకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోకపోవడంతో ఈరోజు దళిత సంఘాలు అన్నీ కలిసి కబ్జా కి గురవుతున్న స్థలాన్ని కాపాడుతున్నారు నీలి జెండాలు ఆ స్థలంలో పాతినారు అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని దళిత ప్రజాశక్తి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మురారి రవికుమార్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ ఆర్ పి ఐ జిల్లా అధ్యక్షులు జుత్తుక నాగేశ్వరరావు జై భీమ్ భారత్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ వల్లూరి సత్యానందం జాతీయ దళిత ఐక్య సమైక్య పార్టీ జిల్లా అధ్యక్షులు సాదే నరేంద్ర మాల మహానాడు జిల్లా కార్యదర్శి నూకతట్టు వెంకటరమణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల రాజబాబు గంపల జయబాబు తదితరులు పాల్గొన్నారు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 03,అక్టోబరు 2023

# మానవత్వం ఏమైపోతున్నది?

'మషాల్' సినిమాలో దిలీప్‌కుమార్ తన భార్యకు తీవ్ర కడుపు నొప్పి వచ్చినప్పుడు ఆమెను దవాఖానకు తీసుకెళ్లేందుకు వాహనదారుల సాయం అర్థిస్తాడు. స్థానికుల ఇండ్ల తలుపులు తడుతాడు. నా భార్యను కాపాడంటూ అటూ, ఇటు పరుగులు తీస్తాడు. మరోవైపు నొప్పి పెరిగి భార్య పిలుస్తూ ఉంటుంది. ఎవరి సహాయం లభించదు. చివరికి ఆమె ఊపిరి ఆగిపోతుంది. సినిమా చూసేవారిని ఆ సీన్ ఏడిపిస్తుంది. నేడు సమాజంలో జరుగుతున్న కొన్ని అమానవీయ ఘటనలు ఇలాగే 'మనసున్న'వారికి కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. కానీ కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి మనమంతా మానవత్వంతో వ్యవహరించాలని గుర్తు పెట్టుకోవాలి. మధ్యప్రదేశ్‌లోని మహా నగరంగా పేరొందిన ఉజ్జయినిలో ఇటీవల 12 ఏండ్ల లైంగిక దాడి బాధితురాలు అర్ధనగ్నంగా చిరిగిన బట్టలతో, గాయాలతో స్థానికుల ఇండ్ల తలుపులు తడుతూ, పిలుస్తూ తనను రక్షించాలని వేడుకుంది. కనీసం ఆమె ఎవరు? ఎందుకు తమ ఇంటిముందుకు వచ్చిందని అడిగి తెలుసుకునే ప్రయత్నం ఏ ఒక్కరూ చేయలేదు. ఏదో పని మీద బయటకు వెళ్తున్న ఒకతను భార్యను బయటకు పిలిచేలోపు ఆ అమ్మాయి వెళ్లిపోయింది. ఈ సంఘటన మనుషుల్లో మానవత్వం ఎంతగా కనుమరుగైపోతున్నదో తెలియజేస్తున్నది. మనుషులు ఎంత స్వార్థపరులైపోయారో తెలుపుతున్నది. ఇదే బీజేపీ అధికారంలో ఉన్న మధ్యప్రదేశ్‌లో ఇటీవల ఒక మహిళను భర్త బట్టలూడదీసి నగ్నంగా గ్రామంలో ఊరేగించాడు. బీజేపీ కార్యకర్త ఒకరు ఆదివాసీ యువకుడి మీద మూత్రం పోశాడు, అటు మణిపూర్ ఇంకా మండుతూనే ఉంది. 165 మందికి పైగా మరణించారు. ఇద్దరు మహిళలను దుండగులు నగ్నంగా ఊరేగించిన సంఘటనను ఎవరు ఇంకా మరిచిపోలేదు. నిజ నిర్ధారణకు వెళ్లి వాస్తవ నివేదిక తయారుచేసిన ఎడిటర్స్ గిల్డ్ జర్నలిస్టుల మీద ప్రభుత్వం కేసులు పెట్టింది. తాజాగా మణిపూర్‌లో ఇద్దరు విద్యార్థుల కిడ్నాప్, హత్య సంఘటన వెలుగు చూసింది. సంఘటనపై నిరసన తెలపడానికి సీఎం ఇంటి ముట్టడికి ప్రయత్నించిన విద్యార్థులతో భద్రతాదళాలు ఘర్షణకు దిగడం, ఇందులో 50 మంది దాకా గాయపడ్డారు. మణిపూర్‌ను కల్లోల ప్రాంతంగా సీఎం బీరేన్ సింగ్ ప్రకటించారు. మణిపూర్‌లో హింస మొదలై దాదాపు ఐదు నెలలు కావస్తున్నా ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం ఒక్కసారి కూడా మణిపూర్‌కు వెళ్లలేదు. నిజానికి పీఎం మోదీకి ముందు మణిపూర్‌కు వెళ్లాలనిపించాలి కదా? అది సాధ్యం కాని పని అనకతప్పదు! భారత్‌లో ఆడపిల్లలకు రక్షణ లేని పరిస్థితి ఉంది. గడిచిన తొమ్మిదేండ్లలో మహిళల మీద దాష్టీకాల సంఘటనలు గతం కన్నా చాలా ఎక్కువనే జరిగాయి, జరుగుతున్నాయి. కేంద్రం 'బేటీ బచావో, బేటీ పడావో' అనే నినాదం వట్టి జుమ్లా అయిపోయింది. బూటకపు ముచ్చటైంది. దేశంలో మహిళల మీద జరిగే దాష్టీకాలను ప్రతీచోట రాజకీయం చేయడం, మెజారిటీ ప్రభుత్వ ఒడిలో ఒదిగిన, కేవలం విద్వేషాలను ప్రచారం చేయడం కోసం పనిచేస్తున్న కొన్ని మీడియా సంస్థలు కూడా అదే కోణంలో ప్రచారం చేయడం దురదృష్టకరం. భారతదేశంలో మహిళలను దేవి అంటూ పూజిస్తారు. 'బేటీ (బిడ్డ) ఉన్న ఇంట్లో రోటీ (రొట్టె, బువ్వ)కి కొదవుండదు బేటా' అనేది మా అమ్మ. 'బేటీ రోటి హీ నహీ, లక్ష్మి' అని కూడా అంటాం. బిడ్డ పుట్టిందంటే, ఆ ఇంటికి లక్ష్మి వచ్చిందని ఇంటిల్లిపాది సంతోషం వ్యక్తం చేస్తుంది. అలాంటి బిడ్డల పట్ల దేశంలో వ్యవహారం ఏ మాత్రం బాగోలేదు. ఉజ్జయిని లాంటి ప్రాంతంలో పన్నెండేండ్ల బాధిత బాలిక సహాయం కోసం ప్రతి ఇంటి తలుపులు తట్టినపుడు ఆమె పట్ల స్థానికులు వ్యవహరించిన తీరు, సభ్య సమాజం ముందు మానవత్వాన్ని.. ఓ మనిషి ఏందిది? అంటూ ప్రశ్నించినట్టు అనిపిస్తున్నది. దేశ జనాభాలో 69 కోట్ల మంది మహిళలు ఉన్నారు. వారికి సమాన హక్కులు ఎలాగూ ఇస్తలేరు, కనీసం వారి రక్షణకైనా హామీ ఇవ్వండి! అమ్మా..ఉజ్జయినిలో నీ పట్ల అమానవీయంగా వ్యవహరించిన ఆ ప్రాంత వాసులను శపించకు! క్షమించు! అయితే అక్కడే కొద్ది దూరంలో ఆమె గోడు విని బట్టలిచ్చి, పోలీసులకు చెప్పి, సహాయం చేసిన గుడి పూజారికి, బాలికకు తమ రక్తం ఇచ్చి ఆదుకున్న పోలీసులకు అభినందనలు! మనుషులూ మారండి! తోటివారిని, ముఖ్యంగా బాధితులను, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోండి! ఒకరిని ఆదుకోడానికి, పదవులు, ప్రోటోకాల్‌లు అవసరం లేదు, గుప్పెడు మనసు ఉంటే చాలని గుర్తించండి.

# ఉత్తర ప్రగల్భాలకు ఓట్లు రాలేనా..?

తల్లికి తిండి పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు కొనిపెడతాను అన్నట్లు ఉంది ప్రధాని ప్రసంగం. రాష్ట్రాల పునర్విభజన లో భాగంగా నవ్యాంధ్రలో ఆరు సంవత్సరాల క్రిందట వెలసిన కేంద్ర విశ్వవిద్యాలయం నిధులులేక శాశ్విత అధ్యాపకులు లేక ప్రాథమిక పాఠశాలకు ఎక్కువ ఉన్నత పాఠశాలకు తక్కువ అన్నట్లు ఉంది. ఇక తెలంగాణకు సమ్మక్క సారలమ్మ పేరుతో 980 కోట్లతో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తారంట. నిజామాబాద్ రైతాంగం పసుపు బోర్డు ఏర్పాటు చేయమని గత పది సంవత్సరాలుగా డిమాండ్ చేస్తుంటే ఎన్నికలు రెండు నెలల ముందు పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్నారు. 2019 ఆగమేఘాల మీద ఎనిమిది శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించారు. యాభై ఏడు శాతం పైగా ఉన్న ఒబిసిలను 27 శాతం రిజర్వేషన్లకు పరిమితం చేసి కులగణన చేపట్టకుండా ఇప్పుడు మహిళా రిజర్వేషన్ల పేరుతో నాటకం ఆడుతున్నారు. పన్నెండు లక్షల కోట్లు కార్పొరేటు ఎగవేతదారుల బ్యాంకు రుణాలను రైటాఫ్ చేసి చిన్న సన్నకారు రైతుల రుణాలకు ఇంట్రెస్ట్ సబ్వెన్షన్, ప్రాంప్ట్ రీపేమెంట్ ఇన్సెంటివ్ ఇవ్వకుండా ముక్కుపిండి వసూలు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం. కేంద్రం ప్రవేశ పెట్టిన నూతన విద్యుత్ బిల్లు, సంస్కరణల మూలంగా వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగిస్తున్నారు. అలాగే కేంద్రం ప్రవేశ పెట్టిన మునిసిపల్ మరియు అర్బన్ డెవెలప్మెంట్ లో సంస్కరణల్లో భాగంగా ఆస్తిపన్ను, నీటి పన్ను, చెత్త పన్ను, స్వచ్ఛ భారత్ సెస్ విపరీతంగా పెంచారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చే విధంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ శక్తుల చేతులలో బంది చేస్తున్న దుర్మార్గపు ప్రభుత్వం బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలను మోసగించారు. ఉద్యోగాలు కల్పన, ఉపాధి భ్రాంతి గానే మిగిలిపోయింది. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం ఎంత మందికి చేశారు. నోట్ల రద్దు ద్వారా అవినీతి సొమ్మంతా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి రూ. 15 లక్షలు అకౌంట్ లో వేస్తానన్న మోదీ ఇప్పటికీ ఎంతమంది అకౌంట్లలో రూ. 15 లక్షలు వేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగి, ప్రజల ఆదాయ వనరులు తరుగుతున్నాయి. ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఖర్చు, కేటాయింపులు పడిపోతున్నాయి. రైతులు, ఇతర అన్ని తరగతుల్లో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ప్రజల అప్పులు పెరుగుతున్నాయి. శత కోటీశ్వరుల అప్పులు రద్దు అవుతున్నాయి. వేళ్ళ మీద లెక్క పెట్టగలిగిన సంఖ్యలో ఉన్న కుబేరుల సంపద అంతులేకుండా పెరుగుతున్నది ఎవరి మద్దతుతో ఇలా జరుగుతున్నది అనే సత్యం ప్రజలు తెలుసుకుంటున్నారు. మోదీ ప్రభుత్వం రాఫెల్ కుంభకోణం రూ. 68 వేల కోట్ల విలువైన రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి రెండు ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందంపై పెద్దఎత్తున అవినీతి, మనీ లాండరింగ్, ఆశ్రిత పక్షపాతం, అక్రమాలు, పన్నుల మాఫీల ద్వారా అనుచిత లబ్ధి వంటి ఆరోపణలు వెలువడ్డాయి. రక్షణ పరికరాల సమీకరణ పద్ధతి (డిపిపి) కింద 126 రాఫెల్ యుద్ధ విమానాలను సమకూర్చుకునేందుకు ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరింది. డసాల్ట్ నుండి హెచ్.ఎ.ఎల్ కు సాంకేతికతను బదిలీ చేసుకుని, దానితో వీటిలో 108 విమానాలను భారత్‌కు చెందిన హిందుస్తాన్ ఏరో నాటిక్స్ లిమిటెడ్ (హెచ్.ఎ.ఎల్) తయారుచేసి ఇచ్చేలా కూడా అంగీకారం కుదిరింది. ఒప్పందాన్ని కాదని ఆనాడు మోడీ తాజాగా ఒప్పందాన్ని ప్రకటించడం వివాదాస్పదమైంది. ప్రధాని మోడీ ఆనాడు ఫ్రాన్స్ పర్యటనలో ప్రకటించిన ఒప్పందంలో అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఏరో స్పేస్ భాగస్వామ్యాన్ని అకస్మాత్తుగా ప్రవేశపెట్టారు. ఏరోనాటిక్స్‌లో రిలయన్స్ కంపెనీకి అప్పటికి ఎలాంటి అనుభవం లేదు. పైగా కంపెనీ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నది, ఇటువంటి ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా లేదు. డసాల్ట్ కు, ఏవియేషన్ రంగంలో ఎలాంటి అనుభవం లేని రిలయన్స్ ఏరో స్పేస్‌కు మధ్య అకస్మాత్తుగా ఒప్పందం కుదరడం, పైగా భారత్‌లో పాలక వర్గంతో అనిల్ అంబానీకి వున్న సాన్నిహిత్యాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ ఒప్పందం చుట్టూ అనేక ఆరోపణలు అలుముకున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కొన్ని బొగ్గు బ్లాకులను అభివృద్ధి చేసి, బొగ్గు తవ్వేందుకు ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలకు లైసెన్సులు ఇచ్చింది. ఈ లైసెన్సుల జారీపై ఆరోపణలు రావడంతో సుప్రీంకోర్టు 2014లో వాటన్నింటినీ రద్దు చేసింది. అప్పుడే అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం, గనుల అభివృద్ధి, ఖనిజాన్ని వెలికితీయడానికి లైసెన్సులు జారీ చేసే అంశంపై 2015లో కొత్త చట్టం తెచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఛత్తీస్‌గఢ్‌లోని పర్సా, కంటా బొగ్గు బ్లాకుల లైసెన్సులు కూడా రద్దయ్యాయి. కానీ, వాటిల్లో బొగ్గు తవ్వకొనేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం అదానీ గ్రూప్‌నకు అనుమతి ఇచ్చింది. ఆర్‌ఆర్‌బీయూఎన్‌ఎల్‌కు 25 శాతం వాటా దక్కగా, ఏఈఎల్‌కు ఏకంగా 75 శాతం వాటా దక్కింది. ఇది పూర్తిగా చట్టవిరుద్ధం. వాటాలు తల్లక్రిందులు కావటంతో ఈ జాయింట్ వెంచర్‌పై రాజస్థాన్ ప్రభుత్వానికి దక్కాల్సిన యాజమాన్య హక్కులు అదానీ గ్రూప్ చేతుల్లోకి వెళ్లిపోయాయి. కోల్ ఇండియా నిబంధనల ప్రకారం దేశంలోని థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో క్యాలరిఫిక్ విలువ 2,200 కిలోక్యాలరీల కనిష్ట స్థాయివరకు ఉన్న బొగ్గును కూడా వినియోగించవచ్చు. కానీ, ఆర్‌ఆర్‌బీయూఎన్‌ఎల్, ఏఈఎల్ మధ్య కుదిరిన ఒప్పందంలో ఈ విలువను ఏకంగా 4 వేల కిలో క్యాలరీలు పెంచేశారు. అంటే పర్సా, కంటా గనుల్లో తవ్విన బొగ్గులో క్యాలరిఫిక్ విలువ 4 వేల కిలోక్యాలరీలకంటే ఎక్కువ ఉన్న నాణ్యమైన బొగ్గునే వినియోగించాలి. అంతకంటే తక్కువ ఉన్న బొగ్గును ఆర్‌ఆర్‌బీయూఎన్‌ఎల్ తన ప్లాంట్లలో వినియోగించకుండా తిరస్కరించవచ్చు. ఈ ఒప్పందం వెనుక అదానీ గ్రూప్‌నకు ఆయాచిత ప్రయోజనం కల్పించే దురుద్దేశమే. ఆర్‌ఆర్‌బీయూఎన్‌ఎల్ తిరస్కరించిన బొగ్గులో 25 శాతాన్ని ఏఈఎల్ ఉచితంగా తీసుకొని వేరే పవర్‌ప్లాంట్లకు విక్రయించుకోవచ్చని జాయింట్ వెంచర్ నిబంధనల్లో పొందుపర్చారు. ఈ రెండు బ్లాకుల్లో వెయ్యి మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీయాలని ఈ కంపెనీల లక్ష్యం. అంటే మొత్తం బొగ్గులో 25 శాతం అంటే.. 250 మిలియన్ టన్నుల బొగ్గును అదానీ గ్రూప్ ఉచితంగా పొంది, తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అమ్ముకోవచ్చు. దానివల్ల వచ్చే ఆదాయంలో పైసా కూడా ఆర్‌ఆర్‌బీయూఎన్‌ఎల్‌కు ఇవ్వాల్సిన పనిలేదు. అంటే అదానీ గ్రూప్ ఉచితంగా లభించే 25 శాతం బొగ్గుతోనే రూ.లక్ష కోట్లు సంపాదించుకొనే అవకాశం లభించింది. గతంలో గోదావరిఖని పర్యటనకు వచ్చిన సందర్భంగా సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేసే ప్రసక్తే లేదని ప్రకటించిన మోదీ నేడు వేలానికి సిద్ధమవుతున్నారు. బీజేపీ పెట్టిన అన్ని ప్రజా వ్యతిరేక బిల్లులకు తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ ప్రత్యక్ష మద్దతు తెలిపారు. అలాగే ప్రతిపక్షాల పై సీబీఐ, ఇడి దాడులు జరిగినప్పుడు, నాయకులపై చర్యలకు ఉపక్రమించినప్పుడు, బిజెపి నాయకులు లైంగికదాడులు చేసినప్పుడు, సామజిక సమగ్రత లేకుండా ఒక వర్గంపై దాడులు చేసినప్పుడు తెలుగుదేశం, జనసేన, వైఎస్సార్‌సీపీ పరోక్ష మద్దతు తెలపడం సిగ్గుచేటు. రాబోయే ఎన్నికల్లో విజ్ఞత కలిగిన ప్రజలు అవకాశవాద మతతత్వ పార్టీలకు బుద్ధి చెబుతారని ఆశిద్దాం. వచ్చే అన్ని రాష్ట్రాల శాసనసభ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండ కట్టడానికి ఇప్పటి నుండి ప్రజలంతా ఏకం కావాలి.

**డా యం. సురేష్ బాబు**

# అనువాద సమస్యలపై ఆర్వియార్

ఆర్వియార్ (రాళ్ళబండి వెంకటేశ్వరరావు) 1981–1991 సంవత్సరాల మధ్య కాలంలో మాస్కోలో రాదుగ ప్రచురణాలయంలో అనువాదకుడిగా, తర్వాత పూర్తి కాలం అనువాదకుడిగా పనిచేశారు. ఈ అనుభవాల ఆధారంగా 'అనువాదాలు (ఆవిష్కరణలు – అవస్థలు)' అనే పుస్తకాన్ని తీసుకువచ్చారు. ఇది వీరి 150వ పుస్తకం. ఇందులో భాష – లిపి పుట్టుకలు, రకరకాల భాషలు – సాహిత్యాలు, విదేశీ – స్వదేశీ భాషల సాహిత్యం తెలుగులోకి వచ్చిన తీరును వివరించారు. ఇంకా అనువాద సిద్ధాంతాలను, సూత్రీకరణలు చర్చించారు. కొన్ని ప్రసిద్ధ రచనలు అనువాదాలా? అనుసృజనాలా? అన్నది పరిశీలించారు. అనువాదాల్లో అపశృతులు, అనువాదంలో అవస్థలు, అనువాదాల రమ్యత, అనువాదాల ఆవశ్యకత గురించి విపులంగా చర్చించారు. తెలుగులో అనువాదాలపై అరడజన్ పుస్తకాలు వచ్చినప్పటికీ, ఈ పుస్తకం ఇచ్చే సమాచారం, దీని గొప్పదనమే వేరు. పుస్తకంలో ఉన్న విశేషాల ఆధారంగానే ఈ వ్యాసం కూర్చటం జరిగింది. అనువాదాలు ఒక సంస్కృతిని, ఒక జాతి ఆలోచన సరళిని విశ్వవ్యాప్తంగా ప్రసరింప చేయడానికి ఎంతగానో దోహదపడతాయి. అసలు అనువాద సాహిత్యం వల్లనే మూలకృతి, అనువాద నిపుణులు సాహిత్య చరిత్రలో శాశ్వత స్థానం సంపాదించుకోగలిగారు. సాహిత్య కృతులనే కాదు. మత ధర్మశాస్త్రాలు, నీతి బోధలు, శాస్త్ర గ్రంథాలు – ఒకటనే ఏమిటి, అన్ని శాఖల జ్ఞాన క్షేత్రాల సంపద అనువాదాల రూపంలో సుదూర తీరాలకు చేరుకున్నది. అక్కడి సంస్కృతిని సుసంపన్నం చేసింది. అనువాదాల ప్రాముఖ్యం ఎంతటిదంటే, కొన్ని సందర్భాల్లో మూల గ్రంథం అలభ్యంగా నష్టపోయినప్పుడు, అనువాద ప్రతి నుంచి దాన్ని రూపొందించడం జరిగింది. ఉదాహరణకు మన దేశంలో బౌద్ధ గ్రంథాలు నాశనం కాగా టిబెట్, చైనాలో వాటి అనువాదాలు చూసి మరల రూపొందించుకున్నారు. అనువాదాల్లో ఆవిష్కరణలు, ఆధిపత్యాలు లాంటి అంశాలకు ఉన్న కారణాలు చారిత్రకమైనవి. ఆ ఫలానా చారిత్రిక నేపథ్యంలో సంభవించిన పరిణామాలు ఏమిటో గుర్తించాలి. అప్పుడే ఆయా అనువాదాల గురించి తులనాత్మక విశ్లేషణ చేయడానికి వీలు పడుతుంది. ఈ కోణంలోంచి చూస్తే 'అనువాదం' అనే మాటకు ఈనాడు ఉన్న అర్థం రావడమే చారిత్రిక పరిణామం. అందుకనే నన్నయ్య తిక్కనాదుల కృతుల్ని ఈనాటి అర్థంలో అనువాదం అనలేం అని చెబుతారు ఆర్వియార్. మూలవిధే యానువాదం, పదానువాదం, భావానువాదం, స్వేచ్ఛాను వాదం అన్న మాటలు పుట్టుకు రావడానికి ఇదే హేతువు. ఇంగ్లీషు నుంచి అనువాదం చేసుకునేటప్పుడు వాక్య నిర్మాణాల పట్ల జాగ్రత్త వహించాలంటారు ఆర్వియార్. ఇంగ్లీషు నుంచి అదే తీరు వాక్య నిర్మాణాన్ని తెలుగులోకి దించితే భాష చెడుతుంది. అనుబంధమూ చెడుతుంది. ఇదే కాకుండా పదాల అర్థాలకి సంబంధించి, నుడికారానికి సంబంధించి, జాతీయాలకు సంబంధించి, లక్ష్యార్థ ప్రయోగాలకి సంబంధించి అనేక రకాల ఇబ్బందులు ఉంటూ ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో నిఘంటువుల మీదనే ఆధారపడటం కంటే అనౌచిత్యం మరొకటి ఉండదు. ఎందుకంటే నిఘంటువులు అంత దోహదపడే సాధనాలు కావు. వాటిని వాడటంలో ఎంతో మెలకువ ఉండాలి. అవి నూటికి 99 శాతం సరిగ్గా నప్పే పదాన్ని అర్థస్ఫోరకంగా అందించవు.



నిఘంటువులో పదానికి పదం సూటిగా లుప్తం కావడం ఒక ఎత్తు అయితే, అనేకార్థక పదాలలో దేన్నీ ఎలా ఎంపిక చేసుకోవాలో అయోమయంలో పడిపోవడం మరో ఎత్తు. జాతీయాలు, ప్రత్యేకార్థ ద్యోతక పదాలు కూడా అనువాదంలో అవస్థలు తెచ్చి పెడుతుంటాయి. గోర్కీ 'అమ్మ' నవల మూలంలో పోవేల్ పాత్రని పాష అని కూడా పిలుస్తారు. ఇలాంటి ఇబ్బందులు ఎందుకని ఒక్కలాగే నవల అంతా ఆ పేరు ఉండేటట్టు చూశారట ఆర్వియార్. రష్యన్ సంపాదకులు తెలుగు పాఠకుల సౌకర్యార్థం తమ సంప్రదాయాన్ని పక్కన పెట్టేందుకు ఒప్పుకోవడం సుకృతం. ఇలా పేర్ల తకరారే కాకుండా వర్ణక్రమ వ్యత్యాసం వల్ల ఉచ్చారణ భిన్నంగా ఉండడం కనిపిస్తుంది. ప్రఖ్యాత రచయిత 'టాల్‌స్టాయ్'ను రష్యన్‌లో 'తోల్‌స్తోయ్' అని అంటారు. 'డాస్టవిస్కీ' కాదు, 'దాస్తయేవస్కీ' అంటారు. ఇప్పుడు వీటిని యథాతథంగా రాయడం కంటే రూఢిలో ఉన్న పదాలని వాడటం వల్ల అనవసర గందరగోళం తప్పుతుంది. రష్యన్‌లో ఉన్న వర్ణ క్రమానికి తెలుగులో సూటిగా వ్యవహరించే వీలు లేకపోవడం కూడా ఒక కారణం. ప్రఖ్యాత కథారచయిత 'చెహోవ్' – 'చెఖోవ్' అని రెండు వర్ణక్రమాలలోనూ కనిపించడం ఈ కారణం వల్లనే. రష్యన్ అక్షరానికి 'ఖ', 'హ' రెండు ధ్వనులూ ఉంటాయి. అలా అని నిర్దిష్టంగా ఫలానాదే అని లేదు. ఇక బంధుత్వ సంబంధాలు, కుటుంబ సంబంధాలు ఆయా సమాజాలను బట్టి విశిష్టంగా ఉంటూ ఉంటాయి. ఈ సంబంధాల్ని సూచించే పదాలు ఆ భాషల సాంఘిక నేపథ్యాన్ని తెలియజేస్తాయి. అలాగే మర్యాద మన్ననలు సూచించే తీరు భిన్న భాషలకి భిన్నంగా ఉంటూ ఉంటుంది. సంబోధనలో అంతరం ఉంటూ ఉంటుంది. వేష భాషలు ఇంత భిన్నంగా ఉంటే వాతావరణ పరిస్థితులు తక్కువ తినలేదన్నట్టు ముందుకు వస్తాయి. ఇక సాంఘిక జీవిత నేపథ్యం తెచ్చిపెట్టే చిక్కులు ఉన్నాయి ఉదాహరణకి తుర్గెనెవ 'ద్వోరాన్‌స్కాయె గ్నెజ్డా' నవల ఇంగ్లీషు అనువాదంలో 'A Nest of the Gentry' అని ఉంది. 'ద్వోరాన్‌స్కాయె'కి %స్త్రవత్‌తీఎ% ఇంగ్లీషులో సమానార్థక పదం. రష్యన్–తెలుగు నిఘంటువులో 'కులీన వర్గం' అనే అర్థం దీనికి తగ్గట్టుగా ఇచ్చారు. అలాగని గ్రంథనామంగా 'కులీనుల గూడు' అని పెడితే బాగుంటుందా? బాగా ఆలోచించి తెలుగులో ఈ నవలకి 'గొప్ప వారి గూడు' అని పేరు పెట్టారు ఆర్వియార్. భారత దేశంలో లక్ష్మీ కటాక్షం అందరూ కోరుకుంటారు. కానీ పాశ్చాత్య సంప్రదాయంలో బంగారాన్ని '%ఘ్ట్రవ్‌వశ్రీశ్రీశీష ఐవజఅశ్రీ%' అని వాళ్ళు ఆధ్యాత్మిక దృష్టితో తూష్ణీభావంగా చూస్తారు. అతి కష్టంగా దీన్ని 'స్వర్ణపిశాచం' అని అనువాదం చేశారు ఆర్వియార్. మన దేశంలో కళ్ళకద్దుకునే బంగారం పిశాచం ఎలా అవుతుంది? భాషా సంప్రదాయాలు భిన్నంగా ఉన్నా సాంఘిక, నాగరిక, సాంస్కృతిక నేపథ్యం సరితూగుతూ ఉన్నచోట– అనువాదం అంత క్లిష్టంగా కనిపించకపోవచ్చునంటారు ఆర్వియార్. ఈ నేపథ్యంతో పాటు భాషా సంప్రదాయాలు భిన్నంగా ఉన్నచోట అనువాదంలో అవస్థలు మరింతగా ఉంటాయి. అనువాదం బాగా లేకపోవడం అంటే ఏమిటి? అన్న ప్రశ్నకు మూలాన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోవడమే అన్న జవాబిస్తారు ఆర్వియార్. భాష మీద పట్టు లేకపోవడం దీనికి ముఖ్య కారణంగా చెప్పుకోవచ్చు.

## ఉక్తి




రైతు లేని రాజు ఎక్కడా లేదు
రైతుని వంచించని రాజ్యం
ఏ చోట వెతికినా కానరాదు
నాగలి విరిగినప్పుడు

ఈ నేరం నాదేనని ఒప్పుకున్న
రాబందుల నాయకుడు – లేనే లేడు!
పొలాన్నీ పంటనీ నమ్ముకున్నవాడు రైతు
మాయనీ మోసాన్నీ అమ్ముకున్నవాడు దళారి
రైతు జీవితం రోజురోజుకి బెట్టగొట్టి,
మట్టి గొట్టుక పోతుంటే
సింహాసనం మీద కూర్చున్న

హింస రాజు – రైతు మాంసం తింటూ
మౌనంగా బతుకుతుంటాడు
రైతుకి పనిలో పాటలో
వేన్నీళ్లకి చన్నీళ్లలా రైతు సహచరి
రాజుకి పగలో ప్రతీకారంలో
అగ్నికి ఆజ్యంలా అందాల రాణి
ఎక్కడైనా ఏ స్థల కాలాల్లోనైనా
రైతు సంపద సృష్టికర్త
రాజు షడ్రసోపేత భోక్త
అలంకారికంగా చెప్పాలంటే
రైతు– స్వభావోక్తి
రాజు – అతిశయోక్తి !
రైతు ఎప్పటికీ రాజు కాదుబీ రైతు రైతే !

– రవి నన్నపనేని

## ఘనంగా లియాఫి 59వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




గోకవరం ప్రజా పాలన సెప్టెంబర్ 2: మండల కేంద్రమైన గోకవరం ఎల్ఐసి కార్యాలయం ఆవరణంలో డివిజన్ కౌన్సిల్ ఆదేశాల మేరకు లియాఫి 59వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగారపు నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. మొదటగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగారపు నాగరాజు మాట్లాడుతూ లియాఫి ఎల్ఐసి ఏజెంట్లు కోసం ఎన్నో బెనిఫిట్స్ సాధించి పెట్టిందని అందులో భాగంగా ఏజెంట్స్ క్లబ్ రూల్స్ మరియు బెనిఫిట్స్,1972 సంవత్సరంలో ఏజెంట్స్ క్రమబద్ధీకరణ,1999లో బొంబాయిలో భారీ ఎత్తున ధర్నా చేయడం వలన మెడి క్లెయిమ్ సాధించడం, సీనియర్ ఏజెన్సీ సిస్టం కావాలని పోరాటం చేస్తే 2008లో క్లియా ఛానల్ ఇవ్వడం జరిగిందని,2009లో ఏజెంట్ల కమిషన్ తగ్గించాలన్న స్వరూప్ కమిటీకి వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించడం జరిగిందని తెలియజేశారు. డివిజన్ కౌన్సిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చోడిశెట్టి గోపినాథ్ గుప్తా, సీనియర్ ఎల్ఐసి ఏజెంట్, సీఎం క్లబ్ మెంబర్ తలారి సూరి ప్రకాష్ రావు మాట్లాడుతూ ఏజెంట్ల కొరకు 2011లో సంవర్ధన్, స్వాలంబన్ పెన్షన్ స్కీమ్ తీసుకురావడం జరిగిందని, 2012లో కొన్ని డిమాండ్స్ మీద పోరాటం చేస్తే గ్రూప్ ఇన్సూరెన్స్,హౌసింగ్ లోన్ క్లబ్ మెంబర్ డిఏ,మెడి క్లెమ్ పెంచబడ్డాయి.లేటెస్ట్ గా మనం చేసిన పోరాట ఫలితంగా ఏజెంట్లకు అడ్వాన్సులు పెంచబడ్డాయి వడ్డీ తగ్గించబడింది. చిల్డ్రన్ ఎడ్యుకేషన్ లోను ఇవ్వబడింది,టర్మ్ ఇన్సూరెన్స్ పదివేల నుండి లక్షయ్య 50 వేల రూపాయలకు, గ్రాడ్యుటి 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచబడింది.ఏజెన్సీ పునరుద్ధరించుకున్న ఏజెంట్లకు పాత రెన్యూవల్ ఇవ్వబడింది.ఈ విధంగా ఏజెంట్స్ కొరకు లియాఫి అహర్నిశలు శ్రమిస్తుందని చెప్పడానికి చాలా గర్వపడుతున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ సి మెంబర్లు తాటికొండ సుబ్రమణ్యం,పైడా రాజు,మెప్పెల్లి జయరాజు, ఎల్ఐసి ఏజెంట్స్ పడమటి నాగేశ్వరరావు,టీవీఎస్ ఎన్ స్వామి,గోలి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, సుపరిపాలన ను సాకారం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఎ మ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లో వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో జాతి పిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సోమవా రం ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్ర పటాలకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి ఘన నివాళు ల ర్పించారు. అనంతరం గాంధీ సెంటర్ లో ధ్యాన ము ద్రలో ఉన్న బాపూజీ విగ్రహానికిఆయన నివాళు లర్పిం చారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి పి త మహాత్మా గాంధీ నిరాడంబరతే నిజమైన నాగరిక త అని చాటి చెప్పటమే కాకుండాఅహింసా సత్యం అ నే ఆయుధాలతోనే భారతావనికి స్వాతంత్రాన్ని సా ధించి పెట్టారని చెప్పారు. మహాత్ముని పోరాటాలతోనే నేడు భారతీయులంతా ప్రజాస్వామ్య దేశంలో జీవ నం సాగిస్తున్నారని తెలిపారు. గాంధీ తన జీవితాన్ని సత్యశోధనకే పరిమితం చేశారని, ఆయన చూపిన మార్గంలో నేటి యువత పయనించాలని సూచించా రు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బా ధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజలకు విలు వలు, విశ్వసనీయతతో కూడిన పాలన అందిస్తున్నా రని చెప్పారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని వి ధంగా గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా పనిచేస్తూ మహాత్మా గాంధీ నిజమైన వారసుడిగా ముఖ్యమంత్రి జగన్ నిలిచారని కొనియాడారు. గ్రామ –వార్డు సచి వాలయాల వ్యవస్థను, వాలంటీర్ల వ్యవస్థ ను ఏర్పా టు చేసి ప్రజల ఇళ్ల ముందుకు ప్రభుత్వ పరిపాలన తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్ కే దక్కింద న్నా రు. అనంతరం ముస్లిం చైతన్య వేదిక ఆధ్వర్యంలో గాంధీ జయంతి సంధర్భంగా చైతన్య కాలేజ్ విద్యా ర్థులకు మిఠాయిలను పంపిణీ చేశారుఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీకి ఘన నివాళి అర్పించిన మాజీ ఎ మ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని రైతు పే ట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా గాం ధీ చిత్రపటానికి లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమాలలు వేసి ఘనంగా వారికి అంజలి



ఘటించారు. అనంతరం చం ద్రబాబుకు మద్దతుగా చేస్తున్న దీక్షలో భాగంగారాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం సత్యమేవ జయ తే భారీగా మహిళ నేతలు, తెదేపా శ్రేణులతో కలిసి దీక్షలో కూర్చున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ రాజమండ్రి జైలులో చంద్రబాబు నాయుడు దీక్ష మరియు శ్రీమతి నారా భువనేశ్వరిదీక్షకు సంఘీభా వంగా రైతు పేట తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన మహిళ నేతలు, తెదేపా శ్రేణు లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారుసత్యం ఎప్పటికైనా జయిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో తె దేపా పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము తెదేపా నా యకులు కొత్త రోజు శ్రీనివాస చారి తదితర నాయకు లు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## గాంధీ గుడి వారిచే జీవిత సా ఫల్య పురస్కారం అందుకున్న గాంధేయవాది పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి.): గాంధీ గుడి వారిచే జీవిత సా ఫల్య పురస్కారం అందుకున్న గాంధేయవాది పొన్నపాటి ఈశ్వర్ రెడ్డిఅక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెదకాపత్తి గ్రామంలో ఏర్పాటు చేయబడిన గాంధీ గుడి వారిచే గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమం కు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసినారు వారు మాట్లాడుతూ మహాత్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గాంధీ గుడి నిర్మించి అనేక విద్యా సాంఘిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి గాంధీ గుడి , మహాత్మ చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించినారు. అహింస సత్యాగ్రహము మానవసేవ మాధవసేవ అనే సూత్రాలు ద్వారా ప్రపంచానికి శాంతియుత మార్గాన్ని తెలియజేసిన మహనీయుడు జాతిపిత అని తెలియజేసినారు. ఈరోజు ఈ కార్యక్రమంలో సమాజంలో ఎన్నో సేవ కార్యక్రమంలు నిర్వహిస్తూ , గాంధీ సిద్ధాంతాలు ప్రచారం చేస్తున్న గాంధీ వాదులు పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి , నరసరావుపేట వారిని జోగినపల్లి శ్రీనివాసరావు ని , తెలంగాణ , వజ్రాల రామలింగాచారి తెనాలి వీరికి గాంధీ గుడి వారిచే జీవన సాఫల్య పురస్కారాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గాంధీ గుడి అధ్యక్షులు డాక్టర్ సీత మేనేజింగ్ ట్రస్టీ శ్రీపాల్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ పివి కృష్ణారావు , ఎస్ సి హెచ్ రామ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మధు కుమార్ తదితరు పాల్గొన్నారు.

## ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడని, మహాత్మా గాంధీ

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి.):ఘనంగా జాతిపిత మహాత్మా పూజ్య గాంధీజీ 154వ జయంతి, భారతదేశ మాజీ ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు హాజరైన మహాత్మా గాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కొండవీడు ఈ.ఎన్.టి హాస్పిటల్ వారు ఉచిత చెవి, ముక్కు, గొంతు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .మహాత్మా గాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడని, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక కోట సెంటర్ మరియు మునిసిపల్ ఆఫీసు వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి.. నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ ప్రజా ప్రతినిధులు కలిసి పూలమాలలు ఘనంగా నివాళులర్పించి అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా స్థానిక నరసరావుపేట పట్టణంలోని రెడ్డి నగర్ లో శకుంతల గారికి 15,000 విలువ గల చెవిటి మిషిన్ని డా??గోపిరెడ్డి గారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడు మహాత్మా గాంధీ అని, సుమారు 200 ఏళ్ల పాటు మన దేశాన్ని పరిపాలించిన ఇంగ్లాండు దేశ రాజధాని లండన్ లో....విన్స్టన్ చర్చిల్ పక్కనే మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, దీనికి కారణం మహాత్మా గాంధీ అనుసరించిన అహింస, సత్యము మరియు సత్యాగ్రహమార్గాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీలు జడ్పీటీసీలు, మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, వార్డు ఇన్చార్జిలు, వివిధ ప్రజా సంఘాలు మహిళా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబ్యూట్ వాల్" భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి ఎంపీ గురుమూర్తి



ప్రజాపాలన న్యూస్ తిరుపతి జిల్లా : గాంధీ జయంతి సందర్బంగా తిరుపతి శిల్పారామంలో స్వతంత్ర సమరయోధుల స్మారకంగా నివాళి గోడ నిర్మించేందుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్ తమ్మినేని సీతారామ్, రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి రోజా గార్లతో కలిసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ "ట్రిబ్యూట్ వాల్" నిర్మించడం ద్వారా స్వాతంత్ర్య పోరాటంలో తమ జీవితాలను త్యాగం చేసిన సమరయోధుల గురించి వారు చేసిన పోరాటాలు గురించి భావి తరాలకు తెలిసే విధంగా వారి చిత్రం తోపాటుగా ఏర్పాటు చేయబడిన క్యూఆర్ కోడ్ ద్వార వారి వివరాలు తెలిసే విధంగా ఏర్పాటు చేయనున్నారని పర్యాటక శాఖా మంత్రి రోజా గారు తెలియజేశారుఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారితోనే సాధ్యమని అన్నారు. నిత్యం సుమారు లక్ష మంది పైగా సందర్శించే తిరుపతి నగరంలో ఇలాంటి "ట్రిబ్యూట్ వాల్" నిర్మించడం వలన స్వాతంత్ర్య సమరయోధుల గూర్చి ఎక్కువ మందితెలుసుకొనే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ ట్రిబ్యూట్స్ వాల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న రోజా గారికి అలాగే ఈ వాల్ నిర్మించేందుకు ముందుకొచ్చిన చక్రా ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి తోపాటుగా స్పీకర్ తమ్మినేని సీతారామ్, పుదుచ్చేరి స్పీకర్ సెల్వన్, పర్యాటక శాఖా మంత్రి రోజా, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, తిరుపతి నగర మేయర్ శిరీషా తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యమే లక్ష్యంగా జీవించిన మహ నీయుడు మహాత్మా గాంధీ మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజ గోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి జాతిపి త మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ప ట్టణంలోని పట్టణంలో బంగారు కొట్ల సెంటర్ నందు గల మహాత్మా గాంధీ గారి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య స్థానిక తెదేపా నేతలతో కలిసి పూలదం డ లు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా తా తయ్య మాట్లాడుతూజనం కోసం జన్మించిన మహా త్ముడు, దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యమే లక్ష్యంగా జీవించి న మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమ రయోధుడు, యావత్ ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాత,జా తిపిత మహాత్మ గాంధీ అన్నారుఈ కార్యక్రమంలో జగ్గ య్యపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కు మార్ రాజా, సూర్యదేవర రాంప్రసాద్, కన్నెబోయిన రామలక్ష్మి, కొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, మారే పల్లి శౌరి, మల్లెల కొండ, వేముల రామకృష్ణ, మెడక కో టేశ్వరరావు, దేవులపల్లి రామస్వామి, సయ్యద్ ఈసు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ గాంధీజీ 154వ జయంతి సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో బాలికలకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ




పల్నాడు జిల్లా నరసరావుపేట అక్టోబర్ 2.(ప్రజా పాలన ప్రతినిధి): మహాత్మ గాంధీజీ 154వ జయంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని స్థానిక రైల్వే ఫస్ట్ గేట్ వద్ద ఏ.పీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో గాంధీజీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . అనంతరం పాఠశాలలో చదువుకునే బాలికలకు గతంలో పాఠశాలకు సందర్శించిన సమయంలో ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఎన్.ఇ.సి విద్యాసంస్థల మరియు పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ ఆధ్వర్యంలో సోమవారం నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా బాలికలకు స్పోర్ట్స్ డ్రెస్(దుస్తులు) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా గత నెల ది.12-09-2023 తేదిన శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా 20వేల పుస్తకాలు మరియు 8వేల పెన్నులు, పెన్సిల్లును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా వివిధ పాఠశాలలకు పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ పాఠశాలకు కూడా 500 పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాలకు సహకరించిన దాతలు, వార్డు ఇన్చార్జిలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి వారి ఆడపిల్ల నారావారి కోడలు మొట్టమొదటి పిలుపుతో మోత మోగిన నరసరావుపేట



పల్నాడు జిల్లా .నరసరావుపేట .అక్టోబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల ఆధ్వర్యంలో మోత మోగిందిలి నందమూరి వారి ఆడపిల్ల నారావారి కోడలు మొట్టమొదటి పిలుపుతో మోత మోగిన నరసరావుపేట అని నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల ఆధ్వర్యంలో మోత మోగింది .రేపు జరగబోయే 2024 ఎన్నికల్లో వాళ్లకి ఓటమి భయంతోనే బాబు ని అరెస్టు చేశారు. బాబు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం అయింది. ఈ భయంతో ఈయన బయట ఉంటే మన ఇంటికి పోవటం కాయం అనే భయంతో చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేశారు. బాబు రాముడిలా బయటకొస్తారు ఈ ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు కడియాల వారి అభిమానులు పాల్గొన్నారు.

## అహింసను మించిన ఆయుధం లేదని నిరూపించిన మహనీయుడు గాంధీజీ: అడబాల రామాంజనేయులు



గండేపల్లి ప్రజా పాలన ప్రతినిధి.:అహింసను మించిన ఆయుధం లేదని, అహింసా మార్గం ద్వారా, సత్యమేవ జయతే నినాదంతో,సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం లాంటి అహింసాయుత పద్ధతులతో, బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టిన మహనీయుడు గాంధీజీ అని సర్పంచ్ అడబాల రామాంజనేయులు అన్నారు. ఈరోజు గాంధీజయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి వేడుకలు ఉప్పలపాడు గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో రామాంజనేయులు మాట్లాడుతూ దేశ ప్రజలు గాంధీజీ చూపిన అహింసామార్గాన్ని ఆచరించాలని, ఎటువంటి సమస్యనైనా సహనంతో, ఓపికతో, చర్చించడం ద్వారా పరిష్కరించుకోవచ్చునని గాంధీజీ తెలియ జేశారన్నారు. స్వతంత్ర సంగ్రామంలో ఎందరో వివిధ పద్ధతుల్లో ప్రయత్నించండి జరిగిందని, విప్లవం ద్వారా స్వాతంత్ర్యం సాధ్యమని కొంతమంది నమ్మి ప్రయత్నించండి జరుగిందని, గాంధీజీ అహింసను మార్గంగా ఎన్నుకొని పోరాడారని ఎన్నో లక్షల ప్రాణాలు కోల్పోయి, ఎందరో మహినీయుల కృషి ఫలితమే ఈరోజు స్వతంత్ర భారతం అన్నారు. గాంధీ మహాత్ముడు ఒక్క మనకే కాదని ప్రపంచంలో చాలా దేశాలు ఆయనను కొనియాడి విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. గాంధీజీ గారు మార్గంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సచివాల వ్యవస్థను ఏర్పాటుచేసి గాంధీజీ గారి బాటలో నడుస్తున్నారని ఆయన కన్నా ఆయనను గొప్పగా నిలిపినవి ఆయన నమ్మిన అహింసా, సత్యమేవ జయతే సిద్ధాంతాలు అన్నారు.ఈ సందర్భంగా పలు దేశభక్తి గీతాలు ఆలపించారు.ఈ వేడుకల్లో పంచాయతీ కార్యదర్శి పి. నాగమణి, ఉప సర్పంచ్ రాయుడు జ్యోతి, జాతీయ దళిత ఐక్య సమైక్య జిల్లా అధ్యక్షులు సాదే నరేంద్ర, సచివాలయం కన్వీనర్ పోతిరెడ్డి గంగ, కరుణాకర్ విష్ణు, అడబాల రాంబాబు, పిల్లి శ్రీను,సచివాలయం సిబ్బంది వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ అడుగు జాడల్లో నడుద్దాం

వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :భారత జాతిపిత మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడుద్దామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగలో ఏపీ బీసీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గాంధీజీ సత్యం, అహింస, ధర్మం ఆయుధాలుగా పోరాటం చేసి భారతావనికి బ్రిటీషు వారి ఉక్కు సంకెళ్ల నుంచి విముక్తి కలిగించారని చెప్పారు. మనందరం కూడా గాంధీజీ బాటలో నడవాలని కోరుకున్నారు. గాంధీజీ ఆశయ సాధన కొరకు కృషి చేద్దామని బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ సంఘం నాయకులు యానాదిరెడ్డి, దొరబాబురెడ్డి, మునిశేఖర్ రెడ్డి, గురవారెడ్డి, గోపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు: మండల కోఆర్డినేటర్ అరుణ



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి ప్రతినిధి : ఏర్పేడు మండలం స్థానిక రాజులపాలెం %బా% కాలనీలోని యువనేస్తం అసోసియేషన్ ఆఫీసు నందు వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ గారి ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఫోటోకి పూలమాలలు వేసి, పిల్లలతో కలసి నివాళులు అర్పించి, చిన్నారులకు చాక్లెట్లు పంచడం జరిగిందని ఏర్పేడు మండల కోఆర్డినేటర్ అరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఆత్మాభిమానం, గౌరవాల్ని వేరెవరో పరిరక్షించరనీ, మనకు మనమే కాపాడుకోవాలంటూ పిలుపునిచ్చి ఎందరిలోనో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి, సత్యం, అహింసలనే ఆయుధాలుగా మలుచుకుని దేశానికి స్వాతంత్రం సంపాదించిన మహనీయుడు మహాత్మా గాంధీ గారని, అలాగే మనం మనకోసం చేసేది మనతోనే అంతరించిపోతుంది. ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలిచిపోతుందని చాటి చెప్పిన ఆ మహనీయుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని, సమాజానికి సేవ చెయ్యాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వాలంట్రీలు వాణి, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకలు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :గాంధీ జయంతి సందర్భంగా ఈరోజు తొట్టంబేడు మండల ఎంపిడివో కార్యాలయం నందు జాతిపిత మహాత్మాగాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తొట్టంబేడు మండల ఇంఛార్జి శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు ఈ సంధర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి గౌ.వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు దేశంలో ఎక్కడలేని విధంగా ఈరోజు మన రాష్ట్రంలో గాంధీజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని గ్రామ/వార్డు సచివాలయాలు పెట్టి నిజం చేసి చూపించారు, గాంధీజీ పేదరికాన్ని తగ్గించడం, మహిళల హక్కులను విస్తరించడం, మతపరమైన మరియు జాతిపరమైన స్నేహాని నిర్మించడం ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఎంపిపి ఉన్నం నిర్మలమ్మ,మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ్ నాయుడు,సింగిల్ విండో చైర్మన్ మని నాయుడు, చంద్రయ్య నాయుడు, భాస్కర్ రెడ్డి,ఎంపీటీసీలు వేమలయ్య,సుబ్రమణ్యం, సర్పంచ్లు సుబయ్య, వెంకటేశ్వర్లు నాయుడు, శంకర్,సుబ్రమణ్యం నాయుడు,మని,దీపక్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు చిరస్మరణీయం: చల్లంచర్ల సాంబశివరావు



సత్తెనపల్లి ప్రజాపాలన :రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర అనే అంశంపై పట్టణ స్థాయిలో వివిధ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న 100 మంది విద్యార్థులకు మరియు మొదటి బహుమతి పొందిన కె బవ్య హర్షిణి, రెండవ బహుమతి కె హేమన్య, షేక్ అర్షియా తబసం, మూడవ బహుమతి సాధించిన చైత్ర, రిజ్వానా లకు పతకాలు, సర్టిఫికెట్లు, పెన్నులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని, గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలని, విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలుగు తీయటానికి ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. 24వ వార్డ్ కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధముగా అహింసా మార్గములో స్వాతంత్ర్యము కోసం చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. రోటరీ క్లబ్ జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయిప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకారం అందించిన కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ వీరవల్లి శ్రీనివాసరావు,ఏకుల జ్యోతిర్మయి, యాక్సిస్ బ్యాంక్ మాతంగి రాహుల్ గౌతమ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆత్మకూరి హరే రామ చంచయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు మాతంగి సాంబశివరావు, సెక్రటరీ సరికొండ రమాదేవి, ట్రెజరర్ వనమా నాగేశ్వరరావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొత్తా రామకృష్ణ, సింగరి మధుసూదన్ రావు, మొమెంటో సుబ్బారావు, పెరుమాళ్ల లక్ష్మి శివన్నారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, కొత్తూరు విశ్వేశ్వరరావు, జవాజి లక్ష్మి, వెలుగూరి శరత్, నగర సంకీర్తన అధ్యక్షుడు అన్నం వెంకటరమణ, కటకం సాయి రమేష్, కాపుగంటి వెంకటరత్నం, గర్రె శ్రీనివాసరావు, కాల్వపల్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులే నిజమైన హీరోలు

జై భీమ్ భారత్ పార్టీఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం



సత్తెనపల్లి ప్రజాపాలన: పురపాలక, గ్రామీణ ప్రజలు రోగాలు బారిన పడకుండా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పరిసరాలు పరిశుభ్రం కోసం పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికులు నిజమైన హీరోలని లిజై భీమ్ భారత్ పార్టీ (జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి లో పార్టీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శత్రువులు దేశ సరిహద్దుల్లోకి చొరబడకుండా ఎలాగైతే సైనికులు పహార కాస్తున్నారో అదేవిధంగా ప్రజలు అనారోగ్య పాలు కాకుండా సేవ చేస్తూ హీరోలుగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రధానంగా కోవిడ్ సమయంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేశారన్నారు. వారు చేసిన, చేస్తున్న సేవలకు ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమని చెప్పారు. అనంతరం లిపారిశుద్ధ్య కార్మికులైన పిట్టా నాగేంద్రం, రోశయ్య, బొమ్ము సినమ్మ, మిరియమ్మలనులి ఆయన లిదుశ్యాలలతో ఘనంగా సన్మానించి పండ్లు అందజేశారులి తొలుత రైల్వే స్టేషన్ రోడ్డు లో లిగాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారులి కార్యక్రమంలో లిపారిశుద్ధ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు చింతగుంట్ల వెంకయ్య, పార్టీ నాయకులు జడ కమల్ కుమార్, మహంకాళి వెంకట్రావు, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, వెంకటరామరాజు, సాంబశివరావులి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జన్మ దిన వేడుక కార్యక్రమం లో పాల్గొన్న వీనుత కోటా



సత్తెనపల్లి ప్రజాపాలన :రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర అనే అంశంపై పట్టణ స్థాయిలో వివిధ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న 100 మంది విద్యార్థులకు మరియు మొదటి బహుమతి పొందిన కె బవ్య హర్షిణి, రెండవ బహుమతి కె హేమన్య, షేక్ అర్షియా తబసం, మూడవ బహుమతి సాధించిన చైత్ర, రిజ్వానా లకు పతకాలు, సర్టిఫికెట్లు, పెన్నులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని, గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలని, విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలుగు తీయటానికి ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. 24వ వార్డ్ కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధముగా అహింసా మార్గములో స్వాతంత్ర్యము కోసం చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. రోటరీ క్లబ్ జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయిప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకారం అందించిన కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ వీరవల్లి శ్రీనివాసరావు,ఏకుల జ్యోతిర్మయి, యాక్సిస్ బ్యాంక్ మాతంగి రాహుల్ గౌతమ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆత్మకూరి హరే రామ చంచయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు మాతంగి సాంబశివరావు, సెక్రటరీ సరికొండ రమాదేవి, ట్రెజరర్ వనమా నాగేశ్వరరావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొత్తా రామకృష్ణ, సింగరి మధుసూదన్ రావు, మొమెంటో సుబ్బారావు, పెరుమాళ్ల లక్ష్మి శివన్నారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, కొత్తూరు విశ్వేశ్వరరావు, జవాజి లక్ష్మి, వెలుగూరి శరత్, నగర సంకీర్తన అధ్యక్షుడు అన్నం వెంకటరమణ, కటకం సాయి రమేష్, కాపుగంటి వెంకటరత్నం, గర్రె శ్రీనివాసరావు, కాల్వపల్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డుతో బాబు కి మద్దతు తెలపండి: డాక్టర్ కడియాల లలిత్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి.):నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో యువ నాయకులు కడియాల లలిత్ నేతృత్వంలో పోస్ట్ కార్డులు పంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 1000 పోస్టు కార్డులను పంపే కార్యక్రమానికి శ్రీకారం చేసాము, నారా చంద్రబాబునాయుడు కి అదేవిధంగా, బాబు ఆరోగ్యం పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని గవర్నర్ కి రాష్ట్ర డిజిపి కి ఈ పోస్ట్ కార్డులు పంపడం జరుగుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ లలిత్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరగా బయటికి రావాలని వారికి సంపూర్ణ ఆరోగ్యం ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్డులు బాబుతో మేము అంటూ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గవర్నర్ కు జడ్జిలకు కార్డులు పంపుతున్నట్లు తెలిపారు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని చంద్రబాబు కడిగిన ముత్యంలో బయటికి వస్తాడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు చంద్రబాబు నాయుడు అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



రాజుపాలెం- ప్రజాపాలన : సర్పంచ్ అంచుల రామాంజనేయులు ఆధ్వర్యంలో గాంధీ గారి జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ సత్యమేవ జయతేలోని సత్యాన్ని తీసుకొని అహింసో పరమ ధర్మః అనే దానిలో అహింసను తీసుకొని ఈ రెండిటిని ఆయుధాలుగా మార్చుకొని బ్రిటిష్ వాళ్ళ మీద తిరుగుబాటు చేసి భారతదేశానికి స్వాతంత్రము తీసుకురావటంలో ప్రధాన పాత్ర పోషించినటువంటి మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ హరి సూరమ్మ నాగేశ్వరరావు , వైస్ సర్పంచ్ గలభ ధనలక్ష్మి గారు, వార్డు మెంబర్స్ డబ్బురి అయ్యారయ్య బసివల లక్ష్మి కడియం నాగేంద్రం సచివాలయ కన్వీనర్ వేపూరి స్వామి శంకర్రావు గారు, గ్రామ పెద్దలు అంచుల పుల్లయ్య సెక్రెటరీ ముక్తార్ సచివాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పై ఆరా తీసిన డిప్యూటీ సీఎం నారాయణ స్వామి



కార్వేటినగరం :మండలం అన్నూర్ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి పాల్గొని ఇంటింటికి వెళ్లి సమస్యలపై ఆరా తీశారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయో లేదో అని తెలుసుకొని లబ్ధి పొందనవారికి లబ్ధించేకూర్చేలా అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ నాయుడు సర్పంచ్ ధనంజయ్ వర్మ మండల కన్వీనర్ శేఖర్ రాజు అన్నుర సర్పంచ్ సుందర్ రాజ్ అధం గోపిశెట్టిపల్లి ఎంపీటీసీ మురగయ్య లోకనాథ్ రెడ్డి చందు రాజు వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి కి చిత్రపటానికి నివాళులు అర్పించిన బొర్రా



సత్తెనపల్లి ప్రజాపాలన :జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు శ్రీ బొర్రా వెంకట అప్పారావు నియోజకవర్గంలోని సత్తనపల్లి పట్టణంతో పాటు నకరికల్లు మండలంలోని మండల జనసేన పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి అలాగే నకరికల్లు గ్రామంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివర సత్తెనపల్లి ఏడవ వార్డు కౌన్సిలర్ రంగశెట్టి సుమన్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బత్తుల కేశవ, సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మిశ్రీనివాస్, మండల వైస్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, పానుగంటి రామకృష్ణ, పసుపులేటి పవన్ కుమార్, గాదె సాంబశివరావు, రామిశెట్టి శ్రీనివాస్, చిలకా పూర్ణ, సిసింద్రీ, చిలకా సత్యం, ఈ శివ, ఏసుబాబు, నాగరాజు , వీర మహిళ నామాల పుష్ప , జన సైనికులు పాల్గొన్నారు..

## వైద్యశాలలో వృద్ధురాలుకు పింఛన్ అందించిన వాలంటీర్



కారంపూడి.. అక్టోబర్02.. .ప్రజా పాలన... ప్రతినిధి :మండలంలోని ఒప్పిచర్ల 2 సచివాలయం కు చెందిన వృద్ధురాలు పిన్నెల్లి ఈశ్వరమ్మ గత కొన్ని సంవత్సరాలుగా వృద్ధాప్య పింఛన్ పొందుతుంది వారికి గత 15 రోజుల క్రితం అనారోగ్యం కారణం వల్ల గుంటూరు జిజిహెచ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేప థ్యంలో హాస్పిటల్ కి వెళ్లి సదురు క్లస్టర్ వాలంటీర్ లేళ్ల హేపీ సీ తన పరిధిలో ఉన్నటువంటి పిన్నెల్లి ఈశ్వరమ్మకు పెన్షన్ అందజేశారు ఈ వార్తను పలువురు అధికారులు తెలుసు కొని వాలంటీర్ కు అభినందనలు తెలియజేశారు.

## పాలెంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



కిర్లంపూడి ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ అడబాల సంధ్య సుబ్బారాయుడు స్థానిక నేతలతో కలిసి గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అడబాల సంధ్య సుబ్బారాయుడు మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస మార్గాలతో దేశానికి స్వాతంత్రం తీసికొచ్చారని గుర్తు చేశారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కామెర్ల శివబాబు, మరియు గ్రామ పెద్దలు, గ్రామ వాలంటీర్లు, అధికారులు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## యర్రవరంలో స్పార్క్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :స్పార్క్ సంస్థ (సైంటిఫిక్ ప్రోగ్రాం ఫర్ అకాడమిక్ అండ్ రీసెర్చ్ క్యూబ్) చైర్మన్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత ఎ.సాయిసందీప్ ప్రాజెక్ట్ ఆరోగ్యలో భాగంగా కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఏలేశ్వరం శ్రీ ఆదిత్య హాస్పిటల్ వారి సహాయ సహకారాలతో కంటి వైద్య శిబిరం యర్రవరం గ్రామంలో రావి చెట్టు రామాలయం వద్ద కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఆదిత్య పర్యవేక్షణలో కంప్యూటరైజడ్ పరికరాలతో స్పార్క్ సంస్థ కంటి వ్యాధులున్న వారికి ఉచిత కంటి పరీక్షలు మరియు 15000 రూపాయలు విలువ చేసే మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు మరియు కళ్ళజోళ్ళు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రవరం సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు, జడ్పీటిసి నీరుకొండ సత్యనారాయణ విచ్చేసి కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు కృష్ణ, మండల ఇంచార్జి బదిరెడ్డి గోవిందు, బుద్ధ గణేష్, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు. ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ద్వారా 200కు పైగా ఒపి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో స్పార్క్ సంస్థ ఇంచార్జ్ ప్రదీప్, అంజి, స్వామి, సుదీప్, శామ్యూల్ మరియు ఆదిత్య హాస్పిటల్ సిబ్బంది నాగలక్ష్మి, దుర్గా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: తఏలేశ్వరం, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి మోహనరావు అధ్యక్షతన గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ముందుగా సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్ స్థానిక నేతలతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస అనే రెండు మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తీసికొని రావడానికి కృషి చేశారని అన్నారు. గాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న గాంధీ విగ్రహానికి సర్పంచ్ సూర్యప్రకాష్, ఎంపీటీసీ1 సత్యవతి ఈశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ1 బుద్ధ సత్యవతి ఈశ్వరరావు, సోషల్ మీడియా సైనికుడు బుద్ధ ఈశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## కారంపూడి వాసవి క్లబ్ వనిత కు రీజియన్ లో బెస్ట్ క్లబ్ అవార్డు




కారంపూడి.. అక్టోబర్02 ప్రజాపాలన.. ప్రతినిది :వినుకొండ పట్టణంలో వాసవి క్లబ్ ఆర్ సి గుడిపాటి వెంకటలక్ష్మి నాగేశ్వరావు ధర్మపత్ని లక్ష్మి కుమారి నిర్వహించిన రీకాన్లో వనిత క్లబ్ కు బెస్ట్ క్లబ్ అవార్డు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవిరిశెట్టి రామారావు జోన్ చైర్మన్ డి వీ శైలజ చేతుల మీదుగా కారంపూడి వాసవి క్లబ్ అధ్యక్షురాలు కరాలపాటి లక్ష్మి శ్రావణి భర్త చంద్రశేఖర్ కు అవార్డు అందజేశారు ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ శివ సుబ్రహ్మణ్యం క్యాబినెట్ ట్రెజరర్ సువర్ణ లక్ష్మి ఇంటర్నెట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గజవెల్లి నాగ పవన్ అబ్జర్వర్ తవ్వ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అహింసను మించిన ఆయుధం లేదని నిరూపించిన మహనీయుడు గాంధీజీ: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :అహింసను మించిన ఆయుధం లేదని, అహింసా మార్గం ద్వారా, సత్యమేవ జయతే నినాదంతో, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం లాంటి అహింసాయుత పద్ధతులతో, బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టిన మహనీయుడు గాంధీజీ అని వివేకానంద విద్యా సంస్థల అధినేత ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు గాంధీజయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి వేడుకలు విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో రఘురామ్ మాట్లాడుతూ దేశ ప్రజలు గాంధీజీ చూపిన అహింసామార్గాన్ని ఆచరించాలని, ఎటువంటి సమస్యనైనా సహనంతో, ఓపికతో, చర్చించడం ద్వారా పరిష్కరించుకోవచ్చునని గాంధీజీ తెలియ జేశారన్నారు. స్వతంత్ర సంగ్రామంలో ఎందరో వివిధ పద్ధతుల్లో ప్రయత్నించండి జరిగిందని, విప్లవం ద్వారా స్వాతంత్ర్యం సాధ్యమని కొంతమంది నమ్మి ప్రయత్నించండి జరుగిందని, గాంధీజీ అహింసను మార్గంగా ఎన్నుకొని పోరాడారని ఎన్నో లక్షల ప్రాణాలు కోల్పోయి, ఎందరో మహినీయుల కృషి ఫలితమే ఈరోజు స్వతంత్ర భారతం అన్నారు. గాంధీ మహాత్ముడు ఒక్క మనకే కాదని ప్రపంచంలో చాలా దేశాలు ఆయనను కొనియాడి విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఆయన కన్నా ఆయనను గొప్పగా నిలిపినవి ఆయన నమ్మిన అహింసా, సత్యమేవ జయతే సిద్ధాంతాలు అన్నారు. ఈ సందర్భంగా పలు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ వేడుకల్లో విద్య సంస్థల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యమార్గాన్ని అనుసరించేవారి అడుగుజాడలు ఇప్పుడు దృఢంగా ఉంటాయి: కొత్త కొండబాబు




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 2: స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూమోహన్ దాస్ కరంచంద్ గాంధీ అక్టోబరు 2, 1869 గుజరాత్ రాష్ట్రంలోని పోరు బందర్ లో జన్మించారని ఆంగ్లేయుల పాలనుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముడని, మన భారత జాతికే జాతిపిత అయ్యాడని అన్నారు. సత్యము, అహింస ఆయుధాలుగా సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. స్వతంత్ర ఉద్యమం సాధించి భారతదేశానికి స్వాతంత్రాన్ని అందించారని కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి చెప్పిన మహనీయుడు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యమార్గాన్ని అనుసరించి వారు వారి అడుగుజాడలు ఎప్పుడూ దృఢంగా ఉంటాయని గాంధీజీ నిరూపించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త బైరవ కృష్ణ, బోండా వీరసత్య, మానేపల్లి బంగార్రాజు, కంచర్ల శ్రీను, వి. నాగసత్య, కొత్త శ్రీరామకృష్ణ, కొత్త సుధీర్, దారా శ్రీను, మానేపల్లి వీర్రాజు గుప్తా, వి. రాధాకృష్ణ, ఎస్. వెంకన్న బాబు, బోండాద సౌమ్య, బొండాడ రాజేష్, కొత్త సాయి లక్ష్మి, కంచర్ల రమాదేవి, ఉదయగిరి తాతబాబు , వి. దత్తు, బోండా కాశి, బొలిశెట్టి శ్రీనివాస్, మానేపల్లి రామానుజ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నా క్యాంటీన్ లో అన్నదానం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 10: స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద అన్నా క్యాంటీన్ ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మనవడు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమారుడు జ్యోతుల అనీష్ నెహ్రూ, ఈ సోమవారం జగ్గంపేట కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బస్వా వీరబాబు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన భోజనాలను జ్యోతుల అనీష్ నెహ్రూ, పేదలకు వడ్డించారు. ఈ సందర్భంగా మారిశెట్టి భద్రం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదవారికి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో చంద్రబాబు అన్న క్యాంటీన్ లు నిర్వహిస్తే ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని రద్దు చేయడం కూల్చివేయడం దురదృష్టకరమని కానీ తెలుగుదేశం ప్రభుత్వం అప్పటినుండి పోరాటాలు చేస్తూ అన్నం పెట్టి నిరసనలు తెలియజేయడం చేసిన ఈ ప్రభుత్వం ఎక్కడ స్పందించలేదనిఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం సంతకు సుధీర ప్రాంతాల నుంచి వచ్చే పేదవారి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో ఈ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి సోమవారం ఇక్కడ అన్నదానం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు, దేగల సత్తిబాబు, కొండ్రోతు శ్రీను, బద్ది సురేష్, ఎండి కాజా, మింది నరేంద్ర, సుంకర రాజు, పుర్రె వీరబాబు, ప్రేమ స్వరూప్ బుజ్జి, కుప్పు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక అంబేద్కర్ నగర్ లో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి:ఈరోజు జగ్గంపేట అంబేద్కర్ నగర్ లో నూతనంగా విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేశారు, ఇంటింటికి జడ్పీటీసీ కార్యక్రమంలో, వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు, కాకినాడ జిల్లా జె సి యస్ కోఆర్డినేటర్ లిఒమ్మి రఘురామ్లి దృష్టికి స్థానికులు చాలా కాలం నుండి కరెంట్ స్తంబాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వారి గోడును వెలబుచ్చారు. రఘురామ్ నూతన స్తంభాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ స్తంభాల విషయమై స్థానిక ఎంపీటీసీలు లిచెరుకూరి జయరాజు, గొల్లపల్లి శ్రీనులి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఈరోజు ఆ సమస్యకు పరిష్కారం చూపారు. ఈ సందర్భముగా కాలనీ వాసులు రఘురామ్ కు ఎంపీటీసీల కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ మరిన్ని స్తంభాలు ఈ కాలనీలో ఏర్పాటు చేయాలని అవి కూడా త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సహకరించిన విద్యుచ్ఛక్తి అధికారులను అభినందించారు. పట్టణంలో చాలా చోట్ల విద్యుచ్ఛక్తి సమస్యలు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని కోరారు. రఘురాం వెంట దత్తి శ్రీను, పచ్చిపులుసు వీరబాబు, కట్టు రాజు, గొర్రుముచ్చుల కాసు, వాసుపల్లి తులసి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆర్ సి గుడిపాటి రీకాన్ అవార్డు




కారంపూడి.. అక్టోబర్02...ప్రజాపాలన... ప్రతినిధి : పట్టణంలో గుడిపాటి వెంకట లక్ష్మి నాగేశ్వరావు ధర్మపత్ని లక్ష్మి కుమారి ఏర్పాటుచేసిన రీజియన్ కాన్ఫరెన్స్ అవార్డుల ఫంక్షన్ లో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వాసవి క్లబ్స్ సేవా కార్యక్రమాల్లో పేద ఆర్యవైశ్యులకు వడ్డీ లేని రుణాలు ఇన్సూరెన్స్ పాలసీలు అనేక కార్యక్రమాలతో ముందుకు నడుస్తుందని వారు కొనియాడారు అబ్జర్వర్ గా తవ్వ. నాగమల్లేశ్వరరావు హానర్ బుల్ గెస్ట్ గా వైస్ గవర్నర్ శివ సుబ్రహ్మణ్యం క్యాబినెట్స్ ట్రెజరర్ సువర్ణ లక్ష్మి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ భవిరిశెట్టి రామారావు ,గజవెల్లి నాగ పవన్ రీజన్ సెక్రెటరీ జి. గురువిశెట్టి జోన్ చైర్మన్ లు జి .శ్రీనివాసరావు, డివీ. సైలజ ,పి కృష్ణారావు సనిశెట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు ఈ అవార్డుల కార్యక్రమంలో సేవ చేసినందుకు గుర్తింపుగా వినుకొండ మూడు క్లబ్బులు, వెల్లటూరు క్లబ్బు కారంపూడి రెండు క్లబ్బులు ,తంగేడు ,దాచేపల్లి, పిడుగురాళ్ల అన్ని క్లబ్బుల ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ లకు మరియు వచ్చిన అతిధులకు దుశ్యాలవాతో సత్కరించి అవార్డులు అందజేశారు.

## నేటి యువత గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

కారంపూడి...అక్టోబర్02...ప్రజాపాలన... ప్రతినిధి :జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కారంపూడి సచివాలయంలో ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ





షేక్. షఫీ, ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గాంధీజి చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిన. అల్లయ్య, పంచాయతీ సెక్రటరీ కాసిన్యనాయక్, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ కొరకుల. సుబ్బారావు, ఎంపీటీసీ వేముల. లింగయ్య, జొన్నలగడ్డ. శ్రీను, మాజీ ఎంపీటీసీ ఖాసీం, కోఆప్షన్ సభ్యులు అంతరగడ్డ. ఏసోబు, ఉపసర్పంచ్ సరే. అంకారావు, పంచాయతీ వార్డు సభ్యులు భాషా, ఏపిఓ ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ చైర్మన్ అతుకూరి. గోపి, జడ్పీటీసీ షేక్. షఫీ తో కలిసి గాంధీవిగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత ఎస్పిఆర్ కృష్ణ, పోలూరి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్దగల గాంధీవిగ్రహానికి ఎంపిపి మేకల. శారదాశ్రీనివాసరెడ్డి, ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, ఈఓపిఆర్డి సత్యప్రసాద్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గాంధీబొమ్మ సెంటర్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఆర్యవైశ్య సంఘం నాయకులు చీతిరాల. కోటేశ్వరరావు, కొత్త. బ్రహ్మేశ్వరరావు, యక్కల. శ్రీను, అతుకూరి. గోపి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చీతిరాల. కోటేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువత గాంధీజి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలనీ అయన కోరారు. ఈ కార్యక్రమంలో కారాలపాటి. సుబ్బరావు, పలిశెట్టి. మల్లికార్జునరావు, ఇమ్మడి. వీరేశ్వరరావు, కారాలపాటి. వెంకటగురుసుబ్బారావు, పోలూరి. మహేశ్వరరావు, సురే. ఆంజనేయులు, కజ్జం. ప్రసాద్, గుండా. హరినాద్ బాబు, కాసుల. మల్లికార్జున, జక్కా. అంజి, వెచ్చ. వరలక్ష్మణరావు, వెలుగురి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ

.సత్తెనపల్లి ప్రజాపాలన : మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గార్ల



చిత్రపటాలకు పూలమాలవేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు, దమ్మాలపాడు ఎంపీటీసీ సిరిగిరి రామారావు, పట్టణ నాయకులు రాడ్లు శ్రీనివాసరావు, రాజుపాలెం మండలం ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి, దమ్మాలపాడు గ్రామ అధ్యక్షులు శివయ్య, ఐలం ఆదినారాయణ తిరుమల శెట్టి సాంబ, సూరం శెట్టి సతీష్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్రెస్టింగ్ గా "మార్టిన్ లూథర్ కింగ్" టీజర్!




టాలీవుడ్ నటుడు సంపూర్ణేష్ బాబు లేటెస్ట్ మూవీ, పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించిన మార్టిన్ లూథర్ కింగ్ అక్టోబర్ 27, 2023న థియేటర్ల లో రిలీజ్ కానుంది. ఈరోజు, సినిమా టీజర్ ను మేకర్స్ ఆన్‌లైన్‌లో రిలీజ్ చేయడం జరిగింది. ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. విలేజ్ ప్రెసిడెంట్ పాత్ర కోసం పోటీ పడుతున్న వెంకటేష్ మహా మరియు నరేష్ మధ్య జరిగే తీవ్రమైన పోటీ చుట్టూ కథ తిరుగుతుంది. సంపూర్ణేష్ బాబు ఓటు రిజల్ట్ డిసైడ్ ఓటు అవుతుంది. మార్టిన్ లూథర్ కింగ్ ఎవరికి ఓటు వేస్తారు. ఇద్దరు అభ్యర్థులు అతని సపోర్ట్ ను ఎలా గెలుచుకుంటారు అనే దానిపై స్టోరీ ఉండనుంది. టీజర్ లో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ బాగుంది. ఈ చిత్రంలో వెంకటేష్ మహా, నరేష్, సంపూర్ణేష్ బాబులతో పాటు శరణ్య ప్రదీప్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. %చీమీ% స్టూడియోస్, రిలయన్స్ ఎంటర్టైన్మెంట్ మరియు వెంకటేష్ మహా యొక్క మహాయాన మోషన్ పిక్చర్స్ లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. స్మరణ్ సాయి ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చారు.

## రిలీజ్ కి రెడీ అయిన "అదుర్స్"




యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ వి.వి. వినాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ అదుర్స్ రీ రిలీజ్ కి రెడీ అయిపోయింది. జూనియర్ ఎన్టీఆర్ సినీ కెరీర్ లో 23 ఏళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. నవంబర్ 18, 2023 న అదుర్స్ సినిమా వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రీ రిలీజ్ కానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై వల్లభనేని వంశీ, కొడాలి నాని నిర్మించిన ఈ చిత్రం లో నయనతార, షీలా లు లేడీ లీడ్ రోల్స్ లో నటించారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. 13 ఏళ్ల తర్వాత రీ రిలీజ్ కానున్న ఈ సినిమా ఆడియన్స్ నుండి ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

## బాలీవుడ్ కూడా ఒక స్కాం అనేసాడు



500 కోట్లు.. 1000 కోట్లు అంటూ వసూళ్ల లెక్కలు చెబుతున్నారు. ఇటీవల విడుదలైన అగ్రహీరో నటించిన రెండు సినిమాలు 1000 కోట్ల క్లబ్ లో అడుగుపెట్టాయని ప్రకటించారు. అంతకుముందు కొన్ని సినిమాలకు ఇదే తరహా ప్రకటనలు వెలువడ్డాయి. అయితే ఈ ప్రచారాన్ని నమ్మేదెలా? ఇందులో నిజం ఎంత? ఆయా సినిమాల వసూళ్లు నిజంగానే ఆ స్థాయిని చేరుకున్నాయా? అంటే ఇప్పుడు సందిగ్ధత వ్యక్తమవుతోంది. బడ్జెట్లు.. బాక్సాఫీస్ ఓపెనింగులు.. తొలి వీకెండ్.. తొలి వారం వసూళు అంటూ నానా హంగామా క్రియేట్ చేస్తున్నారు. అయితే ఇవన్నీ నిజాలేనా? అంటే తాజాగా వివేక్ అగ్నిహోత్రి చేసిన కామెంట్లను బట్టి అదంతా ఉత్తుత్తేనని అనుకోవాల్సి ఉంటుంది. ఇవన్నీ తప్పుడు ప్రచారమేనంటూ.. మరోసారి అతడు డిబేట్ కి తెర లేపాడు. కాశ్మీర్ ఫైల్స్ - వ్యాక్సిన్ వార్ లాంటి రియలిస్టిక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అతడు. ఇప్పుడు వ్యాక్సిన్ వార్ ప్రమోషన్స్ లో అగ్నిహోత్రి కామెంట్లు హాట్ టాపిక్ గా మారాయి. పాయల్ ఘోష్ ప్రఖ్యాత దర్శకనిర్మాత వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తాజా వీడియోతో హిందీ చిత్ర పరిశ్రమలో ఆసక్తికర సంభాషణకు తెర తీసారు. ఈ వీడియోలో అతడు బాలీవుడ్ స్కామ్ అని సంబోధించాడు. ఈ చర్చలో ఇటీవల విడుదలైన ది వ్యాక్సిన్ వార్ వసూళ్లను స్కామ్ ఎలా ప్రభావితం చేసిందనే దానిపై ధైర్యంగా మాట్లాడాడు. చాలా సినిమాలకు హైప్ క్రియేట్ చేసి ప్రచారం చేయడం వల్ల ఇతర సినిమాలు సరిగా ఆడలేదనే భావన ప్రజల్లో ఉంటుందని కూడా అగ్నిహోత్రి ఆవేదన చెందాడు. నిజమే.. మా సినిమా 500 కోట్లు.. 1000 కోట్లు అని లెక్క చెబుతుంటే .. సాధారణంగా ఆదే సినిమాల విషయంలో ప్రజలు ఏమనుకుంటారో ఊహించగలం. ఇక అగ్నిహోత్రి వ్యాఖ్యలపై ప్రభాస్ అభిమానులు తమదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. ది వ్యాక్సిన్ వార్ లో నానా పటేకర్, సప్తమి గౌడ, రైమా సేన్, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం భారతదేశం వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన కరోనా క్రైసిస్ సమయంలోని కథను ఆవిష్కరించింది. పల్లవి జోషి - ఐ యామ్ బుద్ధ నిర్మించిన ఈ చిత్రం హిందీ, తమిళం, తెలుగులో 28 సెప్టెంబర్ 2023న విడుదలైంది.

## పాన్ ఇండియా సినిమా అంటే సౌత్ ఒక్కటే దిక్కు!



బాలీవుడ్ హీరోలంతా సౌత్ ఇండస్ట్రీ వైపు ఎందుకు చూస్తున్నట్లు? అంటే ఇంతవరకూ సౌత్ లో మార్కెట్ కోసమే ఇలా చేస్తున్నారనే గట్టిగా వినిపించింది. తెలుగు.. తమిళ్.. కన్నడ తో పాటు మాలీవుడ్ లోనూ తమ సినిమాల్ని ప్రమోట్ చేసుకోవాలంటే? ఇక్కడి స్టార్ల మద్దతు అవసరం... ఇక్కడి వాళ్లతో స్నేహం అవసరం కాబట్టి ఇటుగా రౌండ్లు వేస్తున్నట్లు బాగా వినిపించిన మాట. కానీ అసలి సంగతి అది కాదని తెలుస్తోంది. కేవలం పాన్ ఇండియాలో! తమకి సక్సెస్ ఇవ్వ గల దర్శకులు ఇక్కడ మాత్రమే ఉన్నారు? అన్నది తాజా మాట. మరి బాలీవుడ్ లో అలాంటి దర్శకులు లేరా? అంటే లేరనే చెప్పాలి. ఒకప్పుడు హిందీ పరిశ్రమ పేరు అగ్రగామిగా వినిపించేది. కానీ హిందీ సినిమాలేవి సౌత్ లో కోట్ల వసూళ్లు సాధించిన చరిత్ర లేదు. ఇప్పటికీ ఆ ఘనత ఏ హిందీ సినిమాకి కూడా లేదు. అదే సౌత్ సినిమాలు నార్త్ లో బాక్సాఫీస్ ని షేక్ చేసిన సందర్భాలు ఈ మధ్య కాలంలో ఎన్నో కనిపిస్తున్నాయి. పాయల్ ఘోష్ అక్కడి ఆడియన్స్ దక్షిణాది సినిమాలకే ఏ స్థాయిలో పెద్ద పీట వేస్తున్నారో అద్దం పట్టినట్లే కదా. ఆ కోణంలో చూసినా ఉత్తరాది దర్శకుల కన్నా! దక్షిణాది దర్శకులదే అగ్ర స్థానం కనిపిస్తుంది. పాన్ ఇండియాలో సినిమా తీసి దాన్ని హిట్ చేయగల సత్తా కేవలం దక్షిణాది మేకర్లకు మాత్రమే సొంతమని ఇప్పటికే చాలా సినిమాలు రుజువు చేసాయి. సరిగ్గా ఈ పాయింట్ ని పట్టుకునే బాలీవుడ్ హీరోలు ఇటుగా టర్న్ తీసుకుంటున్నారు. షారుక్ ఖాన్ - అట్లీతో 'జవాన్' తీయడం వెనుక అసలు కారణం అదే. అమిర్ ఖాన్..సల్మాన్ ఖాన్ నటులు సౌత్ మేకర్స్ వైపు ఆసక్తి చూపించడానికి అదే కారణం. ఇంకా ఎంతో మంది బాలీవుడ్ నటులు తెలుగు.. తమిళ సినిమాలు చేయడం వెనుక స్ట్రాటజీ అదే. వాస్తవానికి ఇక్కడి ప్రతిభని కరణ్ జోహార్ లాంటి వారు బాలీవుడ్ కి తీసుకెళ్లిపోవాలని ముందుగానే స్కెచ్ వేసారు. కానీ అది గమనించిన రాజమౌళి ఆ ఛాన్స్ వాళ్లకి ఇవ్వలేదు. తాను తీసే ఏ పాన్ ఇండియా సినిమా అయినా తెలుగు నుంచే వెళ్లాలని బలంగా సంకల్పించి ముందుకెళ్తున్నారు. ఇంకా సుకుమార్.. ప్రశాంత్ నీల్..లోకేష్ కనగరాజ్ లాంటి వారు కూడా సొంత పరిశ్రమల నుంచి తమ సినిమాలు విశ్వవ్యాప్తం అవ్వాలని భావిస్తున్నారు.

## 4 రోజుల్లో 43 కోట్లతో "స్కంద"




టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని ప్రధాన పాత్రలో, డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ స్కంద. ఈ చిత్రం థియేటర్ల లో మంచి హోల్డ్ తో దూసుకు పోతుంది. 4 రోజుల్లో ఈ సినిమా వరల్డ్ వైడ్ గా 43.9 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టడం జరిగింది. అయితే నేడు కూడా సెలవు దినం కావడం తో మంచి వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది. ఈ చిత్రం లో యంగ్ బ్యూటీ శ్రీ లీల హీరోయిన్ గా నటించగా, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ లు కీలక పాత్రల్లో నటించారు. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మించడం జరిగింది. ఈ చిత్రం లాంగ్ రన్ లో ఎలాంటి వసూళ్లను రాబడుతుందో చూడాలి.

## మెగాస్టార్-మెగా పవర్ స్టార్ 2024-25



మెగాస్టార్ చిరంజీవి -మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానుల్ని అలరించేది 2024 ముగింపులోనేనా? అలా సాధ్యంకాని పక్షంలో 2025లోనే సాధ్యమవుతుందా? తాజా సన్నివేశం నేపథ్యంలో తండ్రీ-కొడుకులు కూడా డైలమాలో పడ్డారా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' పై ఎలాంటి నీలి నీడలు కమ్ముకున్నాయో కనిపిస్తున్నదే. గత ఏడాదే మొదలైన సినిమా 2023 లో రిలీజ్ ఖాయమనుకున్నారు. కానీ అది జరిగే పని కాదని తేలిపోయింది. పాయల్ ఘోష్ మరి 2024 లోనైనా రిలీజ్ అవుతుందా? అంటే అదీ సందేహంగానే కనిపిస్తోంది. 2024 లో సాధ్యంకాకపోతే 2025లోనే అభిమానుల్ని అలరించేది అన్నది మరో వాదన. గేమ్ ఛేంజర్ విషయంలో అసలేం జరుగుతుందో అర్థంకాని సన్నివేశం కనిపిస్తుంది. చివరికి చిత్ర నిర్మాత దిల్ రాజు కూడా రిలీజ్ కి వచ్చినప్పుడు చూసుకుందాం లే! అప్పటివరకూ ఆ డిస్కషన్ అనవసరమైంది అన్నట్లుగానే ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. దీంతో మెగా అభిమానుల్లో నిరుత్సాహం రెట్టింపు అయింది. అప్పటివరకూ 2033 లోసాధ్యం కాకపోతే 2024 ఆరంభంలోనైనా వస్తుందనే నమ్మకం ఉండేది. కానీ రాజుగారు వ్యాఖ్యలు..తాజా సన్నివేశం చేస్తుంటే అద్దైనా జరుగుతందా? అన్న కొత్త డౌట్ మొదలైంది. ఇప్పటివరకూ సినిమా షూటింగ్ ఎంత వరకూ పూర్తయిందో సరైన క్లారిటీ లేదు. ప్రస్తుతానికి షూటింగ్ జరగలేదు. తిరిగి ఎప్పుడు పునప్రారంభమవుతుందో కూడా తెలియన సన్నివేశం కనిపిస్తోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.